بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3
సంచిక 31

వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

02 ఆగష్టు 2018, 19 జుల్ ఖాయిదహ్ 1439 హి.ఖ, 02 జహూర్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡۤا اَنۡفِقُوۡا مِمَّا رَزَقۡنٰکُمۡ مِّنۡ قَبۡلِ اَنۡ یَّاۡتِیَ یَوۡمٌ لَّا بَیۡعٌ فِیۡہِ وَلَا خُلَّۃٌ وَّلَا شَفَاعَۃٌ ؕ وَالۡکٰفِرُوۡنَ ہُمُ الظّٰلِمُوۡنَ ۝

" ఓ విశ్వాసులారా! క్రయ విక్రయములు కాని, స్నేహ్నము కాని, మధ్యవర్తిత్వము కాని ఉండని దినము రాకా మునుపే మేము మీకు ప్రసాదించిన దానిలో నుండి వినియోగపర్చుడు. అవిశ్వాసులే అన్యాయము చేయువారు. "

**(బఖ్రహ్ : 255)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఎవడేని పవిత్ర ఖుర్ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వారు విముక్తి ద్వారమును తమ చేతులారా తమపై మూసుకొను వారగుదురని నేను మీకు నిజమును తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపినది. మిగిలనవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. మీరు ఎవరిని ప్రేమించని విధముగా దానిని ప్రేమించుము.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీలో కొందరు హదీసులను పూర్తిగా నమ్మరని నేను విన్నాను. ఒకవేళ వారు అలా నడుచుకున్నచో అది వారి గొప్ప తప్పిదము చేయుచున్నారు. ఇలా నడుచుకొమ్మని నేను మీకు బోధించలేదు. మీ మార్గదర్శనమునకై అల్లాహ్ మీకు మూడు వరములను ప్రసాదించినాడని విశ్వసించడం నా ధర్మం. వాటిలో మొదటిది పవిత్ర ఖుర్ఆన్. దీనిలో అల్లాహ్ ఏకత్వంను గూర్చి, అతని వైభవము, గొప్పదనము చర్చించబడినది. యూదులు క్రైస్తవుల మధ్య గల భేదాభిప్రాయముల పరిష్కారము కూడ ఇందులో గలదు. మరియమ్మ కుమారుడైనా ఏసు సిలువ ద్వారా మరణించబడ్డాడు. కావున అతడు శాపగ్రస్థుడు. ఇతర ప్రవక్తల వలే వారు ఉన్నత స్థాయిని పొందలేదనునది వారి తప్పిదములలో, భేదాభిప్రాయాలలో ఒకటి. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లో నీవు అల్లాహ్‌ను కాకుండా మరెవ్వరిని ఆరాధించకుమని తెలుపబడింది. అనగా మానవులను గాని, జంతువులను గాని, సూర్య చంద్రులను గాని, నక్షత్రాలను గాని, మరే ఇతర మాధ్యమాలను గాని, మీ అంచంచల కోరికలు గల మనస్థత్వమును గాని. కావున మీరు జాగ్రతపడుడు. దేవుని బోధనలకు గాని, పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శనమునకు గాని విరుద్ధముగా ఒక్క అడుగునైనా వేయకుము. ఎవడేని పవిత్ర ఖుర్ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వారు విముక్తి ద్వారమును తమ చేతులారా తమపై మూసుకొను వారగుదురని నేను మీకు నిజమును తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపినది. మిగిలనవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. మీరు ఎవరిని ప్రేమించని విధముగా దానిని ప్రేమించుము. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి అల్ ఖైర్ కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్. అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు. ఇదే సత్యము. దీనికి తప్ప మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు మూలము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృవపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము కూడ ఆకాశము క్రింద లేదు. ఖుర్ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింప బడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, గొప్పధన సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. ఇంజీల్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ ఒక పావురం రూపంలో అవతరించినది. అది బలహీనమైన, శక్తిహీనమైన ఒక పక్షి. దానిని పిల్లి కూడ పట్టుకోగలదు. అందుకోసమే క్రైస్తవులు రోజురోజుకు బలహీనతలకు లోనవుచున్నారు. వారిలో ఆధ్యాత్మికత ఆనవాళ్ళకు కూడ కనిపించనంతగా కనుమరుగైనది. ఎందుకనగా వారి విశ్వాసపు సుస్థిరత కేవలం పావురముపైనే ఆధారపడి ఉన్నది. కాని పవిత్ర ఖుర్ఆన్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ మాత్రము భూమిపై నుండి ఆకాశము వరకు విస్తరించిన ఒక వైభవోపేతమైన రూపములో అవతరించి, తన ఉనికి స్వభావమును భూమ్యాకాశములలో నింపెను. కావున ఆ పావురపు సామర్థ్యము ఎక్కడా? ఈ వైభవోపేతుని ప్రకాశములు ఎక్కడా?. వీరి ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ గలదు. ఒకవేళ ఆధ్యాయములు, అర్థముల నుండి దూరముండనిచో పవిత్ర ఖుర్ఆన్ మానవున్ని కేవలం వారం రోజులలోనే పరిశుద్ధిన్ని చేయగలదు. మీరు ఖుర్ఆన్ నుండి దూరముగా పారిపోకున్నచో అది మిమ్ములను సందేశహరుల వలే తీర్చిదిద్ద గలదు. పవిత్ర ఖుర్ఆన్ కాకుండా మరే ఇతర గ్రంథము తనను పఠించువారి కొరకు ప్రారంభములోనే **ఎహ్దిన స్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం** అనే దుఆను నేర్పించి నమ్మకమును కల్పించింది. అనగా పూర్వీకులకు చూపిన నీ వరముల మార్గము మాకు చూపుము. ఆ వరములు ప్రవక్తృత్వం, సత్యవాదుత్వం, అమరత్వం, సంస్కర్తత్వం. అందుకే సహసించి ముందడుగు వేయుము, పవిత్ర ఖుర్ఆన్ ఆహ్వానాన్ని తిరస్కరించకుము. పూర్వీకులకు ఇచ్చిన వరములనే అతడు మీకు ఇవ్వదలిచాడు. ఇస్రాయీలీల రాజ్యం, ఇస్రాయీలీల పవిత్ర ఆరాధన మందిరమును మీకు నోసంగలేదా?. అది నేటి వరకు మీ ఆధినములోనే ఉన్నది. కావున ఓ బలహీన అభిమతం గలవారా!, ఓ సహస హీనులారా! మీ దైవం ప్రాపంచికపరమైన ఇస్రాయీల రాజ్యంనకు మిమ్ములను ప్రతినిధులను చేసినను, ఆధ్యాత్మిక పరమైన రాజ్యంనకు ప్రతినిధులను చేయలేదని మీరు భావిస్తున్నారా?. వాస్తవానికి అల్లాహ్ తాలా వారికన్న అధికముగా మిమ్ము అనుగ్రహించాలని చూస్తున్నాడు. అల్లాహ్ తాలా వారి ఆధ్యాత్మిక, ప్రాపంచిక సిరి సంపధలకు మిమ్ములను వారసులను చేశాడు. కాని మీ సిరి సంపధలకు మాత్రం అల్లాహ్ తాలా మరెవరిని వారసులుగా చేయడు. ప్రళయకాలం వచ్చునంత వరకు అల్లాహ్ తాలా దైవ వాణుల, సువార్త వాణుల, సంభాషణల, సంబోధనల వరముల నుండి మిమ్ము ఏమాత్రం దూరం చేయడు. గతంలో పూర్వీకులను అనుగ్రహించిన వరములన్నింటిని అతడు మీకు తప్పకుండా అనుగ్రహించును. కాని ఏ వ్యక్తి అయితే దైవాన్ని కించపరుస్తూ తనపై దైవ వాణి అవతరించకున్నను అవతరించినదని, దేవుడు సంభాషణల ద్వారా, సంబోధనల ద్వారా అతనిని పలకరించకున్నను తనను పలుకరిస్తున్నాడని ప్రకటించుకొను వాడు మాత్రం నాశనమగునని నేను దేవున్ని అతని దూతలను సాక్షిగా నిలుపుతూ ప్రకటిస్తున్నాను. ఎందుకనగా అతడు తన సృష్టికర్తపై నింద మోపెను. అతనిని మోసగించెను. ఎంతో భయంకరమైన దురాశను, దుశ్చర్యను బహిర్గతమొనర్చెను. కావున మీరు అట్టి స్థితి నుండి భయపడుడు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26-28).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2017)

**" నమాజ్ స్థాపన "**
సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి
ఉపదేశాల వెలుగులో.

మరల హుజూర్ గారు ఇలా ప్రసంగించిరి: కావున ఆరోగ్యముగా ఉన్నప్పుడే ప్రతి అహ్మదీ క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుటకు కృషి చేయాలి. అంతేగాకా సామూహిక నమాజ్‌ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మానవుడు వృద్ధాప్యంలో బలహీనుడైనందున యువకుని వలే కష్టించదలచినను కష్టించలేడు. నమాజ్ కోసం కూడ శ్రమించవలసి ఉంటుంది. ఎందుకనగా నమాజ్ కూడ మానవుని నుండి శ్రమను ఆశించును. కావున యవ్వనంలో ఉన్న శక్తి వృద్ధాప్యంలో ఉండదు. వారు వృద్ధాప్యంలో శ్రమించలేరు కావున యవ్వనంలో ఉన్నప్పుడే శ్రమించాలి. తన దాసులను క్షమించే, జాలి చూపే సుగుణం ఉన్న అల్లాహ్ తాలా మానవుడు వృద్ధాప్యంలో బలహీనతల కారణముగా చేయలేని నమాజ్‌ల గణనను యవ్వనంలో చేసిన అధిక నమాజ్‌ల గణణతో పూర్తి చేయును. ఈ విధముగా అల్లాహ్ తాలా తన దాసులకు తన అనుగ్రహమును ప్రసాదిస్తాడు. కావున అల్లాహ్ తాలా ఆరాధకుడు కావాలనుకునే ప్రతి మానవుడు, అతని సామీప్యతను పొందాలనుకునే వారు, తాము మరియు తమ పిల్లలు పవిత్రముగా ఉండాలనుకునే వారు, షైతాన్ దాడుల నుండి తమను తాము రక్షించుకోవాలనుకునే వారు అల్లాహ్ ఆరాధనల వైపు దృష్టి సారించడమే ఉత్తమమైన మార్గం. ఇందు కొరకు సామూహిక నమాజ్‌లను సల్పడమే ఇంకా ఉత్తమమైన మార్గం.

గౌరవ శ్రోతలారా! నేడు మానవుడు నాస్తిక భావాల వలన ఆరాధనను వదిలివేయుచున్నాడు. వ్యాపారం, ధనం, సంపాదన వంటి అంశాలను మానవున్ని తన జీవన ముఖ్యోద్దేశము నుండి దూరం చేశాయి. నమాజ్‌ల కోసం పనులను విడిచి పెట్టుటకు బదులు పనుల కోసం నమాజ్‌లను విడిచిపెట్టుచున్నారు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. **హాఫిజూన అల స్వాలాతి వస్సలాతిల్ వుస్తా** అనగా నమాజ్‌లను రక్షించుకోండి, ముఖ్యముగా మధ్యలో వచ్చే నమాజ్‌లను కాపాడుకోండి .

సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెల్పినారు. నిర్ణయిత సమయం ప్రకారం నమాజ్ సల్పు ప్రాముఖ్యతను గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. **ఇన్నస్వలాత కానత్ అలల్ మోమినీన కితాబన్ మౌఖూతా.** (నిసా: 104) అనగా నమాజ్‌లు విశ్వాసులపై నిర్ణయిత సమయంలో విధిగావించబడ్డాయి. మరియు ఈ నమాజ్‌లు 5 వేళలో నిర్ణయించబడ్డాయి. సమయానికి నమాజ్ చేయుటకు చాలా ప్రాముఖ్యత గలదు. ........ ఈ కాలంలో నలువైపుల చెడు కనిపించుచున్నది. షైతాన్ నిత్య నూతన మార్గాల్లో దాడి చేసి మానవున్ని అల్లాహ్ ఆరాధనల నుండి దూరం చేయుటకు ప్రయత్నిస్తున్నది. మనస్సులో ఒకవేళ నీవు నీ ఫలాన ప్రాపంచిక కార్యమును చేపట్టినచో నీకు నష్టము కలుగుననే సందేహమును కలిగిస్తుంది. అంతేగాకా నమాజ్‌కు చాలా సమయం ఉన్నది. కావున ముందుగా నీవు నీ పనిని చేయుమని ఆలోచనలు కల్పిస్తుంటుంది. లేదా తరువాత నమాజ్‌లను కలిపి చేసుకోవచ్చులే అని నచ్చజెప్పుతుంది. షైతాన్ అన్ని యుగాలలో అన్ని మార్గాల ద్వారా దాడులు చేస్తుందని, ప్రతి యుగంలో మానవుడు పలు విధాలుగా తీరిక లేకుండా ఉంటాడని అల్లాహ్ తాలాకు తెలుసును. అందుకే అల్లాహ్ తాలా మీరు అలసత్వాన్ని ప్రదర్శించే సమయంలో లేదా తీరుకలేని పనులలో మునిగి ఉన్న సమయాలలో కూడ తప్పకుండా సమయము ప్రకారం నమాజ్ చదువుటకు అధిక ప్రాముఖ్యతనివ్వమని లేదా తప్పిపోయినా నమాజ్‌లను తప్పకుండా సలుపమని తెల్పినాడు. ఎందుకనగా ఒక నమాజ్ పట్ల ఏర్పడిన అశ్రద్ధ ఇతర అన్ని రకాల నమాజ్‌లను కూడ దూరం చేస్తుంది. అందుకే **హాఫిజూన అల స్వాలాతి వస్సలాతిల్ వుస్తా** అని తెల్పినాడు. అనగా నీవు సమస్త నమాజ్‌లను, ముఖ్యముగా మధ్యస్థ నమాజ్‌లను పూర్తిగా రక్షించుకొనుము.'

(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 4, పుట 188).

సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇట్లు తెల్పిరి: నేటి అదుపులేని సమాజిక దురాచారములు, వాటి విస్తరణ నేడు ఆచరణకు అవరోదముగా నిలుస్తున్నాయి. అంతేగాకా అభిప్రాయ స్వేచ్ఛ మరియు వాక్ స్వాతంత్రపు హక్కు పేరుతో కొన్ని దురాచారములకు చట్ట బద్ధమైన రక్షణ కల్పిస్తున్నారు. ఈ యుగానికి పూర్వం ఏ ఏ విధులలో, నగరాలలో చేయబడిన అసహ్య పనులు ఆయా విధులకు, నగరాల వరకు మాత్రమే పరిమితమై ఉండేవి. కాని నేటి ప్రసార మాధ్యమాలు, టీ.వి, అంతర్జాలము (ఇంటర్నేట్) మరియు వివిధ రవాణ సౌకర్యాల వలన స్థానిక అనభ్య కార్యాలు కూడ అంతర్జాతీయ రూపాన్ని సంతరించుకొంటున్నాయి. అంతర్జాలము వలన కొన్ని వేల మైళ్ళ దూరమును దాటివేస్తూ అశ్లీలతలు, అసభ్యతలు వ్యాపిస్తున్నాయి. యువతి యువకులను పెడదారిన పెట్టిస్తూ, వారి నడవడికను చెడగొడుతూవారిని ధర్మం నుండి దూరం చేస్తున్నాయి. "

(ఖుత్బాతే జుమా, డిసంబర్ 6, 2014)

గౌరవశ్రోతలారా! అంతర్జాలము వలన నమాజ్‌లలో తగ్గుదల ఏర్పడింది. అర్ధరాత్రి వరకు అంతర్జాలములో గడిపిన సభ్యులు ఫజర్ నమాజ్‌కు రాలేకపోవుచున్నారు. నమాజ్‌లలో సోమరితనంను ప్రదర్శించే వారందరు సామాజిక మాధ్యమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. తమ సందేశాలను నిరంతరం చెక్ చేసుకుంటారు గాని అల్లాహ్ తాలా ఆరాధనల వైపు మాత్రం అలసత్వం ప్రదర్శిస్తుంటారు. వాస్తవానికి నమాజ్‌లే మానవున్ని అనేక చెడుల నుండి కాపదుతుంటాయి. అన్ని రకాల దేవుని వరాలకు వారసున్ని చేస్తుంటాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా తెలియజేయుచున్నారు:

"నేడు టీ.వి మరియు అంతర్జాలము ద్వారా కూడ చాలా దుష్కార్యములు వ్యాపిస్తున్నాయి. అనేక గృహాలను పరిశీలించగా తెలిసిన విషయమేమనగా చిన్నలు, పెద్దలు అందరు అర్ధరాత్రి వరకు ప్రసారమయ్యే కార్యక్రమాలను చూస్తుండడం వలన ఉదయం తొందరగా నిద్ర నుండి మేలుకోలేక పోవుచున్నారు. ఫలితముగా ఫజర్ నమాజ్‌ను ప్రత్యేకించి సమయం ప్రకారంగా చదువలేక పోవుచున్నారు. ఇలాంటి వారు ఉదయ త్వరగా మేలుకోవాలని కూడ సంకల్పించుకోరు. ఈ రెండు వ్యసనాలు మీ నమాజ్‌లను కేవలం ఒకటి రెండుసార్లు మాత్రమే వృధా చేయకుండా అన్నింటిని వృధా చేయును. వీటికి అలవాటు అయినా వారు ప్రతిరోజు అర్ధరాత్రి వరకు టీ.వి ఇంటర్నేట్‌లపై ఆయా కార్యక్రమాలను చూస్తుంటారు. ఇలాంటి వారు ఉదయం త్వరగా మేలుకోవడానికి ప్రయత్నించరు, మేలుకోలేరు కూడ. నమాజ్‌లకు తగిన ప్రాధాన్యత నివ్వని వారు కూడ ఉన్నారు. సాధారణ పరిస్థితులలో పురుషులు సాముహికముగా, మహిళలు సమయం ప్రకారం నమాజ్‌లు సలుపాలనే ఆదేశం గలదు. కాని ఒక ప్రపంచ కార్యక్రమమును ఎరగా చూపి షైతాన్ మానవులను నమాజ్‌ల నుండి దూరం చేస్తుంది. ఇంటర్నేట్‌లోను అనేక రకాల కార్యక్రమాలు వస్తుంటాయి. ఫోన్‌లోని అప్లికేషన్స్ మరియు ఐపాడ్‌ల ద్వారా కూడ ఆయా కార్యక్రమాల వైపు ఆకర్షింప జేస్తుంటారు. ప్రారంభములో వాటిలో మంచి మంచి కార్యక్రమాలను చూపిస్తుంటారు. ఆ తరువాత అశ్లీల కార్యక్రమాలను చూపిస్తుంటారు. వీటికి అలవాటు పడిపోవడం వలన అనేక గృహాలు అశాంతికి కారణమవుచున్నాయి. భార్య భర్త హక్కులను నెరవేర్చడం లేదు, భర్త భార్య హక్కులను నెరవేర్చడం లేదు, తల్లిదండ్రులు పిల్లల హక్కులు నెరవేర్చడం లేదు. పిల్లలు తల్లిదండ్రుల హక్కులను నెరవేర్చడం లేదు. ఇందుకు గల కారణం కేవలం స్త్రీలు, పురుషులు అర్ధరాత్రి వరకు టీ.వి, ఇంటర్నేట్‌లలో పనికి మాలిన అనేక కార్యక్రమాలను వీక్షించడమే. వీటికి బానిసలైన వారి పిల్లలు కూడ వీరి పంథానే ఎంచుకుంటారు. వీరు చూసే కార్యక్రమాలనే పిల్లలు చూస్తుంటారు. అందుకే ప్రతి అహ్మదీ కుటుంబీకులు ఇలాంటి చెడు కార్యక్రమాలను చూడకుండా దూరముగా ఉండుటకు ప్రయత్నించాలి. ..... అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏ ను ఒక వరముగా ప్రసాదించినాడు. ఆధ్యాత్మిక, విజ్ఞాన కార్యక్రమాలను చూసేందుకు అల్లాహ్ తాలా జమాఅత్ ద్వారా మనకు వెబ్‌సైట్‌లను అందించాడు. కావున మనం ఇటువైపు శ్రద్ధను కనబర్చినచో మన ఆలోచనలు కూడ ఇందుకు అనుగుణముగానే ఉంటాయి. ఫలితముగా మనము అల్లాహ్ తాలాకు దగ్గరిగా చేరి షైతాన్ దుష్కార్యముల నుండి రక్షింపబడుతాము. "

(ఖుత్బా జుమా మే 20, 2016)

(రాబోవు శీర్షికలో చదువగలరు)

# జుమా ప్రసంగము

హ్రజత్ అమ్మార్ రజియల్లాహు తఆలా అన్‌హు గురించి కొన్ని విషయములు ఇంకా మిగిలినవని నేను గత ఖుత్బాలో చెప్పియుంటిని. వాటిని నేడు నేను మీ ముందు ప్రస్తావింతును.

హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ ఇట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందేంత వరకు ఇద్దరిని ప్రేమించినట్లు నేను సాక్ష్యమివ్వగలను. ఒకరు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ కాగా మరొకరు హ్రజత్ అమ్మార్ బిన్ యాసిర్.

అబూ మిజ్‌లజ్ ఇట్లనిరి. ఒక సారి హ్రజత్ అమ్మార్ బిన్ యాసిర్ చాలా సంక్షిప్తముగా నమాజ్ చదివించిరి. వారితో ఒకరు ఇందుకు కారణమును అడగగా, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదువించిన నమాజ్‌లో ఏమాత్రం హెచ్చుతగ్గింపులు చేయలేదని అమ్మార్ బిన్ యాసిర్ (రజి) సమాధానమిచ్చిరి.

ముహమ్మద్ బిన్ అలీ హన్ఫియ్యహ్ ఇట్లనిరి. హ్రజత్ అమ్మార్ బిన్ యాసిర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యముతో వుండిరి. జిబ్రాయిల్ నాపై చదివిన దుఆ నేను నీకు నేర్పనా అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. హ్రజత్ అమ్మార్ ఇట్లనిరి. అవును ఓ అల్లాహ్ ప్రవక్తా! వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం . بسم اللہ ارقیک واللہ یشفیک من کل داء یؤذیک ఈ దుఆ నేర్పించిరి అనగా నేను అల్లాహ్ పేరుతో ప్రారంభించి నీ కొరకు దుఆ చేయుచున్నాను. నీకు ఇబ్బంది కలిగించే ప్రతి వ్యాధి నుండి అల్లాహ్ తఆలా నీకు స్వస్థత కలిగించుగాక! నీవు దానిని పట్టుకొని ఆనందించుము.

మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని వుంటిమి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: నేను మీ మధ్య ఎన్ని రోజులు ఉంటానో నాకు తెలియదు. కావున మీరు నా తరువాత మీరు వీరిని అనుసరించమని తెల్పుచూ అబూబకర్ (రజి), ఉమర్ (రజి)ను చూపిరి. మరియు అమ్మార్ (రజి) పద్ధతిని పాటించగలరు, ఇబ్నె మసూద్ (రజి) చెప్పిన దానిని ధృవీకరించగలరు.

బదర్ యుద్ధము సందర్భమున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అలీ, హ్రజత్ అబూలబాబ ముగ్గురు ఒంటెపై వాటాలుగా స్వారి అయ్యేవారు. మేము నడుస్తాము హుజూర్ స్వారి కాగలరని హ్రజత్ అలీ, హ్రజత్ అబూలుబాబ అతిగా వేడుకొనిరి. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పుకోలేదు. చిరునవ్వుతో ఇట్లనిరి. నడచుటలో మీరిద్దరు నా కంటే ఎక్కువ శక్తిమంతులు కారు. ఫలితము పొందుటలో నేను మీ ఇద్దరి కంటే ఎక్కువ అవసరము లేదని భావించలేను.

అల్లామా ఇబ్నె సాద్ ఇట్లు వ్రాసిరి. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఖైన్‌ఖా, సవీక్ యుద్ధములో కూడ హ్రజత్ అబూలుబాబ మదీనాలో ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించు అనుగ్రహము పొందిరి.

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో కేవలం ఇద్దరి అనుచరుల గృహాలు మాత్రమే చాలా దూరముగా ఉండేవి. వారిలో ఒకరిది హ్రజత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ ముస్జిర్ (రజి) గారిది, వీరి గృహము ఖుబ్బాలో ఉండేది. మరొకది హ్రజత్ అబూ అబస్ బిన్ జబర్ గారిది. వీరు బనూ హరిస వర్గీయులతో ఉండేవారు. వీరివురు అసర్ నమాజ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చదువుటకు అక్కడి నుండి వచ్చేవారు. ఇవి అనుచరుల సంఘటనలు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుచు పోవుగాక!

జుమా నమాజ్ తరువాత నేను రెండు అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. ఒకటి ప్రత్యక్ష, మరొకటి పరోక్ష జనాజ. పరోక్ష జనాజ నమాజ్ ఖాజి షహ్‌బాన్ అహ్మద్ ఖాన్ అమరులది. వీరు 25 జూన్ 2018వ తేదీన వ్యతిరేకులు వారింట్లోకి ప్రవేశించి వారిపై ఫైరింగ్ చేసి హతమార్చిరి. اناللہ وانا الیہ راجعون , రెండవ జనాజ గౌ॥ అమ్తుల్ హై బేగం తండ్రి సేర్ ముహమ్మద్ ఘౌస్ గారిది. జూన్ 23వ తేదీన వంద సంవత్సరముల కంటే ఎక్కువ ఆయువు పొంది మృతి చెందిరి. اناللہ وانا الیہ راجعون

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 29 జూన్ 2018 ( 29 ఎహ్సాన్ 1397 హి.ష) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ్రజత్ అమ్మార్ రజియల్లాహు తఆలా అన్‌హు గురించి కొన్ని విషయములు ఇంకా మిగిలినవని నేను గత ఖుత్బాలో చెప్పియుంటిని. వాటిని నేడు నేను మీ ముందు ప్రస్తావింతును.

హ్రజత్ హసన్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు ఉల్లేఖించిరి. హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందేంత వరకు ఎవరిని ప్రేమించినారో వారు నరకములో పడవేయబడరని నేను ఆశించుచున్నాను. అందుకు ప్రజలు ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరికన్న ఎక్కువగా మిమ్ములను ప్రేమించడంనే మేమే చూశామని, అందుకే మిమ్ము మాపై అధికారిగా నియమించిరని సమాధానమిచ్చిరి. హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ ఇలా తెల్పిరి. ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ప్రేమించేవారా? లేకా నాకు మనస్సు తృప్తి కల్గించేవారా? అనే విషయము అల్లాహ్‌కే బాగుగా తెలియును. కాని నేను మాత్రం వారి(స)ని మరొకరిని ప్రేమించడంను చూశాను. వారు ఎవరని ప్రజలు ప్రశ్నించిరి. హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ (రజి) మరల ఇలా తెల్పిరి. ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సదా హ్రజత్ అమ్మార్ (రజి) బిన్ యాసిర్ (రజి)ను ప్రేమించేవారు. అందుకు ప్రజలు సుఫైన్ యుద్ధములో మీరే కదా వారిని హతమార్చినదని వారికి గుర్తుచేసిరి. ఆ సమయములో హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ అమీరే ముఆవియా పక్షములో ఉండేవారు. అప్పుడు హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ ఇలా అనిరి. అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. వారిని నిజముగా మేము హతమార్చాము.

మరొక ఉల్లేఖనములో ఈ విధముగా గలదు. హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ ఇట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందేంత వరకు ఇద్దరిని ప్రేమించినట్లు నేను సాక్ష్యమివ్వగలను. ఒకరు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ కాగా మరొకరు హ్రజత్ అమ్మార్ బిన్ యాసిర్.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 199. అమ్మార్ బిన్ యాసిర్ ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)

అబూబకర్ బిన్ ముహమ్మద్ బిన్ హజమ్ తన తండ్రితో ఈ విధముగా ఉల్లేఖించిరి. హ్రజత్ అమ్మార్ బిన్ యాసిర్‌ను హతమార్చినప్పుడు ఉమ్రూ బిన్ హజమ్ ఉమ్రూ బిన్ ఆస్ వద్దకు వెళ్ళి ఇట్లనిరి. అమ్మార్‌ను హతమార్చిరి. వారిని కేవలం ద్రోహుల సంఘటితమే హతమార్చునని ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఇది విన్న హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ ఆందోళన చెందుతూ లేచి నిలబడి, హ్రజత్ ముఆవియా వద్దకు చేరుకొనిరి. వారి తొందర పాటును గమనించిన ముఆవియా అంతా క్షేమమేనా? అని ప్రశ్నించిరి. అందుకు హ్రజత్ అమ్మార్ బిన్ యాసిర్‌ను హతమార్చడం జరిగిందని తెల్పిరి. అందుకు హ్రజత్ ముఆవియా అమ్మార్ బిన్ యాసిర్‌ను హతమార్చినంత మాత్రమున ఎం జరిగింది? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. హ్రజత్ ఉమ్రూ బిన్ ఆస్ మరల ఈ విధముగా తెలిపిరి. వారిని ద్రోహుల సంఘటితమే హతమార్చునని ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు నేను విన్నాను. ముఆవియా ప్రతి సమాధానముగా మనము వారిని హతమార్చలేదు. హ్రజత్ అలి (రజి) మరియు వారి అనుచరుల వర్గీయులే వారిని హతమార్చింప జేసిరి. వారే వారిని మన బల్లెముల ముందు మన ఖడ్గముల ముందు నిలబెట్టిరి.

(అల్ ముస్తద్‌రిక్ అలల్ సహీ అయీన్ సంపుటి 3, పుట474, గ్రంథము

ముఅరుఫతు స్సహాబ, మనాకిబ్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) హదీస్ 5726. ప్రచురణ దారుల్ హరమైన్ లిత్తబాఅతు వన్నషర్ వత్తౌజీవు 1997)

మొత్తానికి హజ్రత్ ఉమ్రూ బిన్ ఆస్‌లో కొంత పావన దృక్పథం గలదు. అందుకే వారిలో కొంత ఆందోళన కలిగింది. కాని అమీర్ ముఆవియాలో ఏ మాత్రం చలనం కలుగలేదు, పైగా అంతగా ప్రాముఖ్యత నివ్వలేదు. అనుచరులకు ఏదేని ఉల్లేఖనం లభించినచో లేదా ఏదేని విషయమును గూర్చి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించినను, శుభవార్తనిందించిను స్వయముగా వారు ఆలకించినచో, మొత్తానికి అనుచరులలో ఆందోళన కలుగుతుండేది.

హజ్రత్ అమ్మార్ గురించి హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇట్లనిరి. వారు అరికాళ్ల నుండి తలపై భాగము వరకు విశ్వాసముతో నిండి వుండిరి.

(ఫజాయిల్ సహాబ (రజి) సేకరణ ఇమాం అహ్మద్ బిన్ అహంబల్, అనువాదం పుట 520. ఫజాయిల్ సయ్యద్‌నా అమ్మార్ బిన్ యాసిర్ (రజి), అనువాదం నవీద్ అహ్మద్ బషార్. ప్రచురణ బుక్ కార్నర్ ప్రింటర్ వ పబ్లీషర్ 2016)

హజ్రత్ ఖబ్బాబ్(రజి) హజ్రత్ ఉమర్ (రజి) వద్దకు రాగా హజ్రత్ ఉమర్ వారితో ఇట్లనిరి. దగ్గరికి రమ్ము! ఈ సమావేశములో అమ్మార్ తప్ప మీ కంటే ఎక్కువ హక్కు గలవారు మరెవరు లేరు. అనంతరం హజ్రత్ ఖబ్బాబ్(రజి) తనకు అన్యారాధకులు కలిగించిన బాధల వలన తన నడుముపై గల గాయాల గుర్తులను హజ్రత్ ఉమర్‌నకు చూపించసాగిరి.

(సునన్ ఇబ్నే మాజా, కితాబు సున్నత్, బాబ్ ఫజాయిలుల్ ఖబ్బాబ్ (రజి) హదీస్ 153)

వారు ఆరంభ కాలములో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నందుకు హజ్రత్ ఉమర్ వారిని ప్రోత్సహించి, హజ్రత్ అమ్మార్ కూడ చాలా బాధలను ఎదుర్కొనెని వారిని గూర్చి ఇతరులకు తెలిపిరి.

మరొక ఉల్లేఖనంలో హజ్రత్ అమ్మార్ (రజి) మరియు హజ్రత్ అలి (రజి) గార్లను గూర్చి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి కూడ గలదు. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ ఈ విధముగా తెల్పిరి. జాతుల్ అషీర్ యుద్ధమునకు నేను హజ్రత్ అలీ (రజి) ఇరువురము కలసి ప్రయాణించాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి ఒకచోట సేదాతీరిరి. బనూముద్‌లిజ్ వర్గమునకు చెందిన కొందరు వ్యక్తులు తమ తోటలలోని నీటి కాలువలలో పని చేయుటను మేము చూశాము. హజ్రత్ అలీ (రజి) వారు ఏమి పని చేయుచున్నారో, ఏ విధముగా పని చేస్తున్నారో చూసి వద్దాము రండని నాతో అనిరి. మేము ఇరువురం వారి సమీపనం చేరుకుంటిమి. కొంత సమయం వరకు వారు చేయుచున్న పనిని మేము తిలకించాము, ఆ తరువాత మాకు నిద్ర రావడం వలన నేను హజ్రత్ అలీ (రజి) ఇరువురం తిరిగి వచ్చాము. ఆ తోటలోనే ఒక మట్టి దిబ్బపై పడుకున్నాము. దేవుని సాక్షిగా చెబుతున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమే మమ్ము నిద్ర నుండి మేల్కొల్పిరి. వారు మా కాళ్ళను కదిలించుచుండిరి. అప్పటికే మేము నిద్ర వలన మట్టిలో పొర్లాడి ఉంటిమి. ఆ రోజు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి) ను ఓ అబూ తురాబ్ ! అని పిలిచిరి. వారిపై మట్టి అధికముగా ఉన్నందున వారిని ఓ మట్టికి తండ్రి! అని పిలిచిరి. ప్రజలలో అందరి కన్న దరిద్రులైన ఆ ఇరువురిని గూర్చి నేను మీకు చెప్పవలెనా? అని అడిగిరి. అందుకు మేము తప్పకుండా చెప్పగలరు ఓ రసూలుల్లాహ్! అని వేడుకొంటిమి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. వారిలో ఒకరు సమూద్ జాతికి చెందిన తెలుపు, ఎరుపు వర్ణములు గల ఒంటె చెవులను, తోకను కోసినవాడు. మరొకడు ఓ అలీ! నీపై దాడి చేసి నీ గడ్డమును రక్తముతో తడుపువాడు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట 261, హదీస్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) హదీస్ 18511, ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998)

అబూ మిజ్‌లజ్ ఇట్లనిరి. ఒక సారి హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ చాలా సంక్షిప్తముగా నమాజ్ చదివించిరి. వారితో ఒకరు ఇందుకు కారణమును అడగగా, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదువించిన నమాజ్‌లో ఏమాత్రం హెచ్చుతగ్గింపులు చేయలేదని అమ్మార్ బిన్ యాసిర్ (రజి) సమాధానమిచ్చిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6. పుట 262, హదీస్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) హదీస్ 18514, ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998)

ఈ కథనము మరో రకముగా కూడ గలదు. దీనిని కూడ అబూ మిజ్‌లజ్ తెల్పినట్లుయే గలదు. ఒక సారి హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ మాకు సంక్షిప్త నమాజ్ చదివించిరి. ప్రజలకు ఆశ్చర్యము కలిగెను. నేను రుకూ, సజ్దాలు పూర్తి చేయలేదా? అని హజ్రత్ అమ్మార్ ప్రశ్నించిరి. చేయించినారని ప్రజలు సమాధానమిచ్చిరి. మరల వారిట్లనిరి. ఇందులో నేనొక ప్రార్థన చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దానిని చేసేవారు. ఆ దుఆ ఇట్లు గలదు.....

ఓ అల్లాహ్ నీకే రహస్యమయమైన జ్ఞానం గలదు. సర్వ సృష్టిపై నీకు సర్వాధికారము గలదు. నీ దృష్టిలో నా జీవితము నాకు ప్రయోజనం చేకూర్చువరకు నాకు జీవితమును ప్రసాదించుము. నీ దృష్టిలో నాకు మరణము మంచిదైనప్పుడు నాకు మరణమునిమ్ము. ఓ అల్లాహ్! అపస్థితిలో, ఉపస్థితిలో నేను నీ భయమును ఆశించుచున్నాను. కోపము, రాజీ స్థితులలో సత్యము పలుకుటకు శక్తిని యాచించుచున్నాను. బీదరికము, ధన సంపత్తి గల స్థితులలో మధ్యేమార్గమును అవలంభించుటకు, నీ ముఖముపై పడు ఆనందదాయక చూపు, నిన్ను కలిసే ఆసక్తిని నీతో అడుగుచున్నాను. బాధతప్త, దుర్మార్గములో పడవేయు మోసము నుండి నీ శరణమును యాచించుచున్నాను. ఓ అల్లాహ్! విశ్వాస సౌందర్యముతో మమ్ములను అందముగా చేయుము. మార్గదర్శనము పొందు వారి కొరకు మమ్ములను మార్గదర్శులుగా చేయుము.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6. పుట 262, హదీస్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) హదీస్ 18515, ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998)

హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) ప్రతి జుమా రోజు మిద్దేపై యాసిన్ అధ్యాయమును పఠించేవారని మరొక కథనము కూడ మనకు లభించును.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 193. అమ్మార్ బిన్ యాసిర్ ప్రచురణ దారుల్ హయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1990)

హారిస్ బిన్ సువైద్ ఇట్లు తెల్పిరి. ఎవరో ఒకరు హజ్రత్ ఉమర్ (రజి) వద్ద హజ్రత్ అమ్మార్ (రజి)ను గూర్చి చెడుగా మాట్లాడిరి, వారిని గూర్చి ఫిర్యాదు చేసిరి. ఈ విషయము హజ్రత్ అమ్మార్ (రజి) తెలియగానే వారు వెంటనే దుఆ కోసం చేతులు ఎత్తి, ఇలా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఒకవేళ ఆ వ్యక్తి నా గురించి అసత్యపు ఫిర్యాదు చేసినచో నీవు అతనికి ప్రపంచములో అనంతముగా అనుగ్రహించుము, పరలోకములో పరిమితుడిని చేయుము.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 194. అమ్మార్ బిన్ యాసిర్ ప్రచురణ దారుల్ హయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1990)

అబూ నౌఫిల్ బిన్ అబీ అఖర్బ్ ఇట్లనిరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ అందరికంటే ఎక్కువ మైనముగా వుండేవారు, అందరి కంటే తక్కువ మాట్లాడేవారు. కుట్రల నుండి నేను అల్లాహ్ తఆలా శరణము యాచించుచున్నాను, కుట్రల నుండి నేను అల్లాహ్ తఆలా శరణము యాచించుచున్నానని వారనేవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 194. అమ్మార్ బిన్ యాసిర్ ప్రచురణ దారుల్ హయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1990)

ఖైసమ బిన్ అబీ సబుర ఇట్లనిరి. నేను మదీనా వచ్చినప్పుడు అల్లాహ్ తఆలాతో ఒక సత్కార్యుని సాంగత్యము నాకు అందించమని నేను దుఆ చేసితిని. కనుక అల్లాహ్ తఆలా నాకు హజ్రత్ అబూహురైరహ్ సాంగత్యము నాకందించెను. నీవు ఏ వర్గమునకు చెందిన వాడవని హజ్రత్ అబూహురైరహ్ నన్నడిగిరి. నేను కూఫాకు చెందినవాడను, నేను జ్ఞానము, మేలును పొందుటకు ఇక్కడికి వచ్చానని తెలిపితిని.అందుకు హజ్రత్ అబూహురైరహ్ (రజి) మీ వద్ద ముజాబుద్దావత్ (అనగా దుఆల ఆమోదము పొందువారు) హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీరు, పాదరక్షలు ఎత్తుకొని తిరిగే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రహస్యములు తెలిసిన హజ్రత్ హుజైఫా బిన్ యమాన్, అల్లాహ్ వీరిని షైతాన్ నుండి రక్షించెనని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లుగా అమ్మార్ బిన్ యాసిర్ వంటి వారు, మరియు రెండు గ్రంథములు ఇంజీల్, పవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానము గల హజ్రత్ సల్మాన్ మీలో లేరా?.

(అల్ ముస్తద్‌రిక్ అలల్ సహీ అయాన్ సంపుటి 3, పుట481, గ్రంథము ముఅరుఫతు స్సహాబ, మనాకిబ్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) హదీస్ 5746. ప్రచురణ దారుల్ హరమైన్ లిత్తబాఅతు వన్నషర్ వత్తౌజీవు 1997) వీరందరున్నప్పుడు వారితో మీరు ప్రయోజనమెందుకు పొందలేదని ప్రశ్నించిరి.

ముహమ్మద్ బిన్ అలీ హన్ఫియ్యహ్ ఇట్లనిరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యముతో వుండిరి. జిబ్రాయీల్ నాపై చదివిన దుఆ నేను నీకు నేర్పనా అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. హజ్రత్ అమ్మార్ ఇట్లనిరి. అవును ఓ అల్లాహ్ ప్రవక్తా! వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ నేర్పించిరి.

بسم اللہ ارقیک واللہ یشفیک من کل داءٍ یؤذیک అనగా నేను అల్లాహ్ పేరుతో ప్రారంభించి నీ కొరకు దుఆ చేయుచున్నాను. నీకు ఇబ్బంది కలిగించే ప్రతి వ్యాధి నుండి అల్లాహ్ తఆలా నీకు స్వస్థత కలిగించుగాక! నీవు దానిని పట్టుకొని ఆనందించుము.

(అల్ ముస్తద్‌రిక్ అలల్ సహీ అయీన్ సంపుటి 3, పుట 481-482, గ్రంథము ముఅరుఫతు స్సహాబ, మనాకిబ్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) హదీస్ 5748. ప్రచురణ దారుల్ హరమైన్ లిత్తబాఅతు వన్నషర్ వత్తౌజీవు 1997)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనరని హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖించిరి. హజ్రత్ అలీ, హజ్రత్ అమ్మార్, హజ్రత్ సల్మాన్, హజ్రత్ బిలాల్ రజియల్లాహు తఆలా అన్‌హుమ్ కొరకు స్వర్గము నిరీక్షించుచున్నది.

హజ్రత్ హుజైఫా రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని వుంటిమి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: నేను మీ మధ్య ఎన్ని రోజులు ఉంటానో నాకు తెలియదు. కావున మీరు నా తరువాత మీరు వీరిని అనుసరించమని తెల్పుచూ అబూబకర్ (రజి), ఉమర్ (రజి)ను చూపిరి. మరియు అమ్మార్ (రజి) పద్ధతిని పాటించగలరు, ఇబ్నె మసూద్ (రజి) చెప్పిన దానిని ధృవీకరించగలరు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) 3799)

హజ్రత్ అమ్మార్ (రజి)ను గురించి గత జుమా ప్రసంగములో కూడ ప్రస్తావించడం జరిగింది. వారు (రజి) దాంబికుల కళ్ళబోల్లి మాటలలో చిక్కుకొనిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) వారిని గవర్నర్ పరిపాలన దక్షితను గూర్చి వాస్తవాలను తెలుసుకొమ్మని పంపగా వారు (రజి) నేరుగా దాంబికుల వద్దకు చేరుకొనిరి. ఫలితముగా వారు సరైన వాస్తవాలను సేకరించలేక పోయారు. ఈ విషయాన్నే ప్రస్తావించుతూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అనుహ్ ఒక చోట ఈ విధముగా వ్రాసిరి. సరిఅయినా క్రమములో సంస్కరణ జరగని వ్యక్తుల కారణముగానే హజ్రత్ ఉస్మాన్ (రజి)నకు వ్యతిరేకంగా, ఖిలాఫత్‌నకు విరుద్ధముగా ఒక కుట్ర తెరలేచెను. సంస్కరణ పూర్తి కాని వారు మదీనాకు చాలా తక్కువగా వచ్చేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ విద్య, ధార్మిక పరిజ్ఞానము వారికి చాలా తక్కువ వుండెను. అందుకే ఆసమయంలో వారు (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు) జమాఅత్‌నకు ఇట్లు సూచించిరి. ఈ విషయము నుండి మీరు గుణపాఠము నేర్చుకోవలెను. కనుక పవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానము నేర్చుకోగలరు. జమాఅత్‌లో ఏదైనా కుట్ర ఏర్పడినప్పుడు మీరు దాని నుండి దూరముండుటకు కేంద్రమును సంప్రదించండి, ధార్మిక విద్య నేర్చుకోగలరు.

(అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 171).

కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ప్రతి ఒక్కరు ఖాదియాన్‌కు రాలేరు, ప్రతి ఒక్కరు ఖిలాఫత్‌తో వ్యక్తి గత అనుబంధమును ఏర్పర్చుకోలేరు. కాని ప్రతి ఒక్కరు ధార్మిక విద్యను నేర్చుకొనుటకు, పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అభ్యసించుటకు చాలా చక్కటి అవకాశములు గలవు. నేటి కాలములో అల్లాహ్ తఆలా ఎమ్.టి.ఏ.అను ఒక సాంకేతిక మాధ్యమమును మనకు ప్రసాదించెను. మనము తలచుకున్నచో దీని ద్వారా ధార్మిక విద్య నేర్చుకోవచ్చును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ పాఠములు ప్రసారమగును, హదీస్ పాఠములు ప్రసారమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల పాఠములు ప్రసారామగును. ఖుత్బాలున్నవి. ఇతర ఉపన్యాసములు గలవు. సభలు గలవు. ఈ విధముగా మనము మన సంతానమును కూడ దీనితో జోడించినచో సంస్కరణకు ఇదొక గొప్ప సాధనమగును. ఖిలాఫత్‌తో సంబంధమేర్పడును. అన్ని రకాల మోసములు, కుట్రల నుండి కూడ రక్షించును. ధార్మిక విద్యను కూడ పెంచును. కనుక ఇటువైపు జమాఅత్ సభ్యులు చాలా శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలా ప్రసాదించిన ఎమ్.టి.ఏ.తో తమను తాము జోడించగలరు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక అనుచరులు హజ్రత్ అబూలబాబ బిన్ అబ్దుల్ మున్జిర్ జీవిత చరిత్రను కూడ హుజూరె అన్వర్ ప్రస్తావించిరి. వీరు అన్సార్‌లోని ఓస్ వర్గమునకు చెందినవారు. 12 నఖీబులలో వీరొకరు. (అనగా వంశ వృక్షమును గుర్తుంచుకొను ప్రత్యేక వ్యక్తులు) ఉఖ్బ బైఅత్‌లో కూడ వీరు పాల్గొనిరి.

బదర్ యుద్ధము సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వెనుక హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్‌ను మదీనాకు అమీర్‌గా నియమించిరి. కాని మదీనా నుండి 36 మైళ్ళ దూరాన వున్న రౌహ ప్రాంతమునకు వారు చేరినప్పుడు బహుశా అబ్దుల్లాహ్ అంధుడైనందున ఖురైష్ సైన్యము వచ్చే వార్త వలన మదీనాలో మంచి, గట్టి ఏర్పాట్లు వుండవలెనని హజ్రత్ లబాబ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను మదీనాకు అమీర్‌గా నియమించి, తిరిగి పంపిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ కేవలం ఇమాముస్సలాత్‌గా వుందురు, నిర్వహణ ఏర్పాట్లు హజ్రత్ అబూలుబాబ చూసుకుందురని ఆదేశించిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) రచయిత: హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ పుట 354) ఈ విధముగా వారు మార్గమధ్యము నుండే తిరిగి వచ్చిరి.

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెల్పిరి: నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఘనీమత్ (యుద్ధములో లభించు శత్రువు సామాగ్రి)లో వారికి భాగమిచ్చిరి.

(అస్సిబాత్ ఫిత్తమీజి స్సహాబతు, సంపుటి 7, పుట 290 అబూ లుబాబ బిన్ అబ్దుల్ మున్‌జిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

బదర్ యుద్ధము సందర్భమున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ, హజ్రత్ అబూలబాబ ముగ్గురు ఒంటెపై వాటాలుగా స్వారి అయ్యేవారు. మేము నడుస్తాము హుజూర్ స్వారి కాగలరని హజ్రత్ అలీ, హజ్రత్ అబూలుబాబ అతిగా వేడుకొనిరి. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పుకోలేదు. చిరునవ్వుతో ఇట్లనిరి. నడచుటలో మీరిద్దరు నా కంటే ఎక్కువ శక్తిమంతులు కారు. ఫలితము పొందుటలో నేను మీ ఇద్దరి కంటే ఎక్కువ అవసరము లేదని భావించలేను.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) రచయిత: హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ పుట 353)(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 15-16, గజ్వాయే బదర్ ప్రచురణ దారుల్ హయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1990)

బదర్ యుద్ధము తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హార్సను మదీనా వాసులకు శుభవార్త అందించుటకు పంపించిరి. హజ్రత్ జైద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై వచ్చి, గట్టి ధ్వనితో ఇట్లనిరి. రబీఅ ఇద్దరు కుమారులు అత్బ, షైబ, హుజ్జాజ్ కుమారులు అబూజహల్, అబుల్‌బఖ్తరి జమ్అ బనిల్ అస్వద్ ఉమయ్య బిన్ ఖల్ఫ్ అను వీరందరు హతమైనారు. సుహైల్ బిన్ అమర్‌తో పాటు ఇంకా చాలా మంది బంధించబడ్డారు. ప్రజలు జైద్ బిన్ హార్స మాటను నమ్మక జైద్ ఓటమికి గురైనారని, దాంతో ముసల్మానులు ఆవేశమునకు గురైనారని (దాంబికులు, వ్యతిరేకులు ఇలా చెప్పుకోసాగిరి.) భయకంపితులైనారని అనుచుండిరి. ( అందుకే ఈ విధముగా చెపుకుంటున్నారని తలచిరి). దాంబికులలో ఒకరు హజ్రత్ ఉసామ(రజి) బిన్ జైద్(రజి) తో మీ నాయకుడు, వారి అనుచరులందరు చనిపోయారని అనెను. మరొక వ్యక్తి హజ్రత్ అబూలుబాబతో ఇట్లనెను. మీ తోటి వ్యక్తులు ఎంతగా చెల్లాచెదురైనారనగా ఇక ప్రోగు కాలేరు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి ఘనతగల అనుచరులు అమరులైరి. ఇది వారి ఒంటె అని మాకు తెలుసు. ఓటమిని చవి చూడడం వలన జైద్ భయకంపితుడై తాను ఏమి మాట్లాడుచున్నాడో తనకే తెలియని స్థితిలో ఉన్నాడని కూడ చెప్పుకోసాగిరి. మీ మాటను అల్లాహ్ తఆలా అబద్ధము చేయునని హజ్రత్ అబూలుబాబ వారికి సమాధానమిచ్చిరి. జైద్ నిస్సందేహముగా ఓటమికి గురై వచ్చినాడని యూదులు కూడ అనిరి. ఇది నిజమేనా అని హజ్రత్ ఉసామా బిన్ జైద్ తమ తండ్రితో విడిగా అడిగిరి. అందుకు జైద్, ఓ నా కుమారుడా! అల్లాహ్ ప్రమాణము. నేను చెప్పునదే నిజమేనని సమాధానమిచ్చిరి. ఫలితముగా నా విశ్వాసము పటిష్టమైనదని హజ్రత్ ఉసామా ప్రకటించుకొనిరి.

(కితాబుల్ మఘాజి, సంపుటి 1 పుట 114, బదరుల్ కితాల్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతి బెహ్‌రూత్ 2004)

హజ్రత్ అబూలుబాబ (రజి) సాదాతనము, ప్రవక్త పట్ల విశ్వసనీయత గురించి ఒక సంఘటన ఇట్లు ప్రస్తావించబడెను. హిజ్రి 5వ సం॥లో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖందక్ యుద్ధము ముగించుకొని తిరిగి నగరమునకు చేరుకొనిరి. వారు కేవలం తమ ఆయుధాలను క్రిందికి దించి, స్నానం చేసి విశ్రాంతి తీసుకోవడం కోసం కూర్చుండగానే బనూ ఖురైజ మోసము, తిరుగుబాటు గురించి తీర్మాణము కాక ముందే మీరు ఆయుధములు దించకూడదని అల్లాహ్ తఆలా తరపున వారికి దివ్యస్వప్నం ద్వారా తెలుపబడెను. అందరు బనూ ఖురైజ కోటల వైపు బయలు దేరాలని, అసర్ నమాజ్ అక్కడే చేయబడునని వారు అనుచరులలో ప్రకటించిరి. ఆరంభములో యూదులు తీవ్ర అహంకారమును, వీరత్వంను ప్రదర్శించిరి. కాని సమయము గడిచిన కొద్ది, ఏ మాత్రం అవకాశం లేకుండా తమను ముసల్మానులు చుట్టిముట్టినారని నెమ్మది నెమ్మదిగా తెలుసుకొనిరి. ఇప్పుడేమి చేయాలని వారు సమాలోచనలో పడగా, తమకు అనుకూలంగా ఉన్న తన సాదాతనము వలన మాకు సహకరించగల ఒక ముస్లింను కోటలోకి పిలవాలని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గురించి ఏ ఆలోచన చేయుచున్నారో తెలుసుకోవాలని వారు అభిప్రాయపడిరి. అనంతరం తాము సలహా తీసుకొనుటకు అబూలుబాబ

బిన్ అబ్దుల్ ముజ్ఞిర్‌ను కోటలోకి పంపాలని వారు ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు దూతను పంపిరి. వారు సల్లం అబూ లుబాబకు అనుమతి ఇవ్వగా వారు కోటలోకి వెళ్ళిపోయిరి. అబూలుబాబ కోటలోకి ప్రవేశించగానే తమ బాధ, దుఃఖము వారి హృదయమును తీవ్రంగా ప్రభావితం చేయాలని యూదుల స్త్రీలు, పిల్లలు రోధించుకుంటూ వారి చుట్టు చేరాలని బనూఖురైజ నాయకులు తమ ప్రజలకు ముందే చెప్పియుండిరి. వారి ఈ కుట్రకు అబూలుబాబ ప్రభావితులైరి. ఓ అబూలుబాబ! నీవు మా పరిస్థితిని చూడడం లేదా మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పుకనుగుణంగా కోటల నుండి క్రిందికి రావాలా? అని యూదులు అడిగిరి. అవును దిగా రావాలని చెప్పుచు తన చెయ్యితో సంజ్ఞ చేయుచు ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను హతమార్చుదురని సూచించిరి. మరల అబూ లుబాబ ఇట్లనిరి. నేను అల్లాహ్, అతని ప్రవక్త పట్ల మోసమునకు పాల్పడ్డానని ఆలోచించగానే నా కాళ్లు వణకడం మొదలు పెట్టెనని అబూలబాబ అనిరి. అక్కడి నుండి వారు మస్జిద్ నబ్వీకి చేరుకొని, తమను తాము ఒక స్థంభమునకు కట్టుకొని, ఇదే నా శిక్ష అని అల్లాహ్ తఆలా నా పశ్చాత్తాపమును ఆమోదించనంత వరకు ఇలాగే కట్టుకొని వుంటానని తెల్పిరి. ఆపై మరల ఇట్లనిరి. అల్లాహ్ తఅలా నా పశ్చాత్తాపమును స్వీకరించనంత వరకు నేను ఇలానే బంధించబడి ఉంటానని నిశ్చయించుకొనిరి. నేను బనూ ఖురైజ వద్దకు వెళ్ళడం, నేను అక్కడ చేసిచూపిన సంజ్ఞను గురించి ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా అల్లాహ్ తాలా లుబాబను గూర్చి ఒక నిర్ణయము తీసుకునేంత వరకు మీరు లుబాబను ఆ స్థితిలోనే వదిలివేయమని, ఒకవేళ లుబాబ నా వద్దకు వచ్చినచో నేను వారి కోసం క్షమాపణలు యాచించేవాడిని, కాని అతడు నా వద్దకు రాకుండాతనకు తానే శిక్షను వేసుకున్నాడు కావున తీర్మాణం వచ్చువరకు ఎదురు చూడమని వారు(స) అనుచరులకు తెల్పిరి. పదిహేను రోజులు ఈ ఆపదలో వున్నానని అబూలుబాబ తెల్పిరి. ఈ క్రమములోనే వారి (రజి) గతంలో చూసిన ఒక స్వప్నం గుర్తుకు వచ్చినది. ఆ స్వప్నమును వారిట్లు చూసిరి. మేము బనూ ఖురైజాను చుట్టుముట్టితిమి. ఒక రకముగా చెప్పదలచినచో నేను ఒక దర్వాసన గల మురికి కుంపలో చిక్కుకొని ఉన్నాను. దానిలో నుండి నేను బయటికి రాలేక పోవుచున్నాను. ఆ దర్వాసనతో నేను నాశనమయ్యే అవకాశము కూడ చాలా ఎక్కువగా ఉండెను. ఇంతలోనే నేను ప్రవహిస్తున్న ఒక స్వచ్ఛమైన నదిని చూశాను. అందులో నేను స్నానం చేస్తూ, నన్ను నేను శుభ్రపర్చుకుంటున్నాను. ఆ తరువాత నాకు సువాసన రావడం ప్రారంభమైనది. ఈ స్వప్నంనకు అర్థమేమితో తెలుసుకొనుటకు లుబాబ్ (రజి) హ్జ్రత్ అబూబకర్ (రజి) వద్దకు చేరుకొనిరి. దాని అర్థమును హ్జ్రత్ అబూబకర్ (రజి) ఈ విధముగా తెల్పిరి. నీకు ఒక సమస్య ఎదురవ్వును. ముందుగా అది నిన్ను బాధించును, ఆ తరువాత అట్టి బాధ నుండి నీకు విముక్తి లభించును. మరల అబూలుబాబ ఇట్లనిరి. నేను ఒకవైపు బంధించుకొని ఉంటిని. మరొకవైపు హ్జ్రత్ అబూబకర్ (రజి) చెప్పిన స్వప్నభావం నాకు పదే పదే గుర్తుకు వచ్చుచుండెను. నా పశ్చాత్తాపము ఆమోదింపబడుననే నమ్మకం నాలో ఏర్పడెను. హ్జ్రత్ ఉమ్మె సల్మ ఇట్లనిరి. అబూలుబాబ పశ్చాత్తాపము ఆమోదించబడినట్లు వార్త నా గృహములో అవతరించినది. నేను సెహర్ సమయమున (ఫజర్ నమాజ్ కంటే ముందు) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వినట్లు నేను చూచితిని. మీరు సదా నవ్వుతూ వుందురు గాక! మీరెందుకు నవ్వుచున్నారని నేను వేడుకొంటిని. అబూలుబాబ పశ్చాత్తాపము ఆమోదించబడినదని వారనిరి. ఓ దైవ ప్రవక్త! నేనీ విషయము వారికి తెలుపనా అని అడగగా నీవు కోరినచో తెలుపుమని వారనిరి. హ్జ్రత్ ఉమ్మె సల్మ ఇట్లనిరి. నేను గది తలుపు వద్ద నిలబడి ఇట్లంటిని. ఓ అబూలుబాబ! ఆనందించుము. అల్లాహ్ మిమ్ములను కరుణించుచు మీ పశ్చాత్తాపమును ఆమోదించెను. (ఆ సమయములో ఇంకా ముసుగు ధరించు ఆదేశము జారి కాలేదు) ప్రజలు పరుగెత్తి అబూలుబాబ తాళ్లను విప్పడం మొదలు పెట్టిరి. వద్దు, వద్దు రసూలుల్లాహ్‌యే విప్పెదరని వారనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజ్ చేయడానికి వచ్చినప్పుడు వారు స్వయముగా తమ పవిత్ర హస్తములతో వారి తాళ్లను విప్పిరి. ఈ పాపమునకు పాల్పడినందున నాస్థలమును, నా స్వగృహమును, నా ధనమును వీడి అల్లాహ్, అతని ప్రవక్త మార్గములో దానము చేస్తానని అబూలుబాబ ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విన్నవించుకొనిరి. మూడవ వంతు మాత్రమే దానము చేయమని వారనిరి. కనుక హ్జ్రత్ అబూలుబాబ ముడవ వంతు దానము చేసి తమ స్వగృహమును వీడిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) రచయిత: హ్జ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ పుట 597-599) (అసదుల్ ఘాబా సంపుటి 6, పుట 261-262, అబూ లుబాలా (రజి) ప్రచురణ దారుల్ కుతబ్ ఇల్మియతు, బెహ్రూత్, కితాబుల్ మఘాజి, సంపుటి 2, పుట 11-12, ఘజ్వాయే బనూ ఖురైజా, ప్రచురణ దారుల్ కుతబ్ ఇల్మియతు, బెహ్రూత్, 2004)

హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) ఈ విశ్లేషణ కాకుండా మరొక చోట ఈ విధముగా వివరించిరి. వారు (రజి) ఇలా తెల్పిరి. బనూ ఖురైజా వ్యవహారము ఒక కొల్మికి వచ్చే సమయమది. వారు చేసిన ద్రోహం క్షమించదగినది కాదు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధము నుండి తిరిగి రావడంతోనే మీ మీ గృహాలలో విశ్రాంతి తీసుకోకుండా సాయంత్రం వరకు బనూ ఖురైజా కోటలను చుట్టుముట్టాలని ఆదేశించిరి. హ్జ్రత్ అలీ (రజి)ను బనూ ఖురైజా కోటల వైపు పంపుచూ, తాము చేసిన ఒప్పందమునకు ఎందుకు వ్యతిరేకముగా నడుకొనిరో తెలుసుకొమ్మని ఆదేశించిరి. (వీరు యుద్ధమునకు వెళ్ళుచూ మధ్యలోనే తిరిగి వచ్చిరి). బనూ ఖురైజా వారు చేసిన పనికి సిగ్గుపడుతూ క్షమాపణలు అడుగకుండా వారు హ్జ్రత్ అలీ (రజి) మరియు వారి సన్నిహితులను దూషించడం ప్రారంభించిరి. అంతటితోనే ఆగకుండా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు వారి కుటుంబ మహిళలను కూడ దూషించడం ప్రారంభించిరి. ఆపై ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరో మాకు తెలియదు. మేము అతనితో ఎలాంటి ఒప్పందము చేసుకోలేదని ప్రగల్భాలు పలుకసాగిరి. హ్జ్రత్ అలీ (రజి) వారి ఈ సమాధానమును తీసుకొని తిరిగి వస్తుండగా, వారికి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో యూదుల కోటల వైపు రావడంను గమనించిరి. యూదులు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించిచుండిరి, మరియు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి శ్రీమతులను, వారి కుమార్తెలను గురించి చెడుగా మాట్లాడుచుండిరి. వీటిని విన్నచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బాధ కలుగుననే ఉద్దేశముతో వారిట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మీరెందుకు ఇబ్బంది పడుచున్నారు. వీరితో పోరాడుటకు మేము చాలును. కావున మీరు వెనుదిరిగి పొమ్ము. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చిరి. వారు దూషించు చున్నారనే విషయం నాకు తెలుసు. వారి దూషణలు నా చెవిలో పడకూడదని నీవు ఆలోచిస్తున్నావు. అందుకు హ్జ్రత్ అలీ (రజి) ఓ రసూలుల్లాహ్ మీరు చెప్పునది నిజమేనని అంగీకరించిరి. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారు దూషించినంత మాత్రమున ఏమవుతుంది?.మూసా ప్రవక్త వారికి చెందిన వారే. అయినను వారు వారిని ఇంతకన్న ఎక్కువ బాధలకు గురి చేసిరి. ఈ విషయమును ప్రస్తావించుతూ వారు(స) యూదుల కోటల వైపు పయణించసాగిరి. కాని యూదులు తమ కోటల ద్వారములను మూసివేసుకొని కోటలోనే ఉండి ముసల్మానులతో యుద్ధము చేయడం ప్రారంభించిరి. చివరికి వారి యుద్ధములో వారి మహిళలు కూడ పాల్గొనిరి. కోట క్రింది భాగంలో కొందరు ముసల్మానులు కూర్చొని ఉండగా ఒక యూద మహిళ కోటపై నుండి ఒక బండరాయిని పడవేసి ఒక ముసల్మానుడి మరణంనకు కారకురాలయ్యెను. కాని కొంత కాలము వరకు కోటను చుట్టు ముట్టి ఉండడం వలన ఇకపై ఎక్కువ సమయం కోటలోనే ఉండి ముసల్మానులతో పోరాడలేమని వారు భావించిరి. అందుకని వారి నాయకులు తమకు అనుకూలంగా ఉన్న తన సాదాతనము వలన మాకు సహకరించగల ఒక ముస్లింను కోటలోకి పిలవాలని, ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గురించి ఏ ఆలోచన చేయుచున్నారో తెలుసుకోవాలని వారు అభిప్రాయపడిరి. అనంతరం తాము సలహా తీసుకొనుటకు అబూలుబాబ బిన్ అబ్దుల్ ముజ్ఞిర్‌ను కోటలోకి పంపాలని వారు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు దూతను పంపిరి. వారి విన్నతి మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ లుబాబను కోటలోకి పంపిరి. యూదులు వారితో మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పుకనుగుణంగా కోటల నుండి క్రిందికి రావాలా? అని యూదులు అడిగిరి. అవును దిగా రావాలని చెప్పుచు తన చెయ్యితో సంజ్ఞ చేయుచు ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను హతమార్చుదురని సూచించిరి. కాని అప్పటి వరకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి ఎలాంటి తుది నిర్ణయము తీసుకోలేదు. కాని అబూ లుబాబ (రజి) తన మనస్సులో వారు చేసిన ద్రోహానికి మరణదండన కాకుండ మరే శిక్ష విధించబడునని తలచి, ఏ మాత్రం ఆలోచించకుండా సంజ్ఞా పూర్వకముగా వారికి ఒక విషయమును చెప్పిరి. అది చివరికి వారి నాశనానికి కారణమయ్యేను. ఫలితముగా యూదులు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శాంతి ఒప్పందం చేసుకొనుటకు నిరాకరించిరి. ఒకవేళ వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును స్వీకరించినచో ఇతర యూదుల వర్గీయుల వలే వీరుకూడ మదీనా విడిచి వెళ్ళిపోవాలని తీర్పునించేవారు. కాని వారి దురదృష్టం కొద్ది మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించమని, కేవలం మేము మా సన్నిహిత వర్గీయులైన ఓస్ జాతి నాయకుడు సఅద్ బిన్ మఆజ్ (రజి) చేసిన తీర్పును అంగీకరించేదమని వారు ప్రకటించుకొనిరి. కాని ఆ సమయంలో యూదులలో భేదా భిప్రాయములు తలెత్తినవి. యూదులలో

కొందరు మన వర్గీయులు ద్రోహం చేశారు, కాని ముసల్మానుల వ్యవహారమును చూసినచో వారు సత్యవంతులని తెలుస్తుందని కొందరు వాదించి, తమ ధర్మమును వీడి ఇస్లాంను స్వీకరించిరి. మరి కొందరిలో గల వారి నాయకులలో ఒకరైన ఉమ్రూ బిన్ సఅది తన జాతిని నిందిస్తూ మీరు ద్రోహం చేశారు, ఒప్పందమును రద్దు చేశారు. కావున మీరు ఇస్లాంనైన స్వీకరించండి లేదా పన్నులైనా కట్టండి అని ప్రేరించగా, అందుకు యూదులు మేము ఇస్లాంను స్వీకరించము, పన్నులు కూడ కట్టము, ఇంతకన్న చావడమే మేలని వారు సమాధానమిచ్చిరి. అప్పుడు ఆ నాయకుడు అలా అయినచో నేను మీ నుండి విముక్తుడ నగుచున్నానని తెల్పి కోటలో నుండి బయటకు వచ్చెను. అతడు కోటలో నుండి బయటకు నడిచి వస్తుండగా కోట ముందు ఉన్న ఒక ముసల్మాను సైన్యపు బృంద నాయకుడైన ముహమ్మద్ బిన్ ముసల్మా (రజి) వారిని అడ్డుకొని నీవెవరివని ప్రశ్నించెను. అందుకు అతడు నేను ఫలాన వ్యక్తినని తెలుపగా, ముహమ్మద్ బిన్ సల్మా (రజి) సురక్షితముగా వెళ్ళిపొమ్మని తెలిపి, ఈ విధముగా దుఆ చేసిరి. **అల్లాహుమ్మ లా తహ్‌రిమ్‌నీ ఇకాలత అసరతిల్ కిరామి.** అనగా ఓ అల్లాహ్! మంచివారి తప్పులను కప్పిపుచ్చు లక్షణమును, సత్కార్యమును ఆచరించు భాగ్యమునుండి నన్ను దూరం చేయకుము. ఈ వ్యక్తి తాను చేసిన పనికి, తన జాతి చేసిన పనికి పశ్చాత్తాపము చెందెను. కావున అతనిని క్షమించడం కూడ మన ఉత్తమ లక్షణం. అందుకే నేను అతనిని బంధించలేదు. వెళ్ళిపొమ్మని విడిచి పెట్టినాను. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు నాకు ఇలాంటి సత్కార్యములను చేయు భాగ్యమును నొసంగుగాకా!. ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసినప్పుడు వారు ముహమ్మద్ బిన్ సల్మాను నీవు అతనిని ఎందుకు వదిలివేసావని నిందించలేదు. పైగా వారిని ప్రోత్సహించిరి."

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 282–284).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వారు దౌర్జన్యం చేశారని, బాధించారని, యూదులను హతమార్చని చెప్పుకుంటారు. వాస్తవానికి ఇది యూదులు చేసుకున్న ఫలితమే. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తీర్పు చెప్పించుకొనుటకు బదులు తమ వర్గనాయకులలో ఒకరితో తీర్పు చెప్పించుకున్నారు. వారి పొరుగు వర్గీయుల నాయకుడితో, అది కూడ వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత తీర్పు చెప్పించుకున్నారు. వారు వారి గ్రంథాలకు అనుగుణముగానే తీర్పునిచ్చిరి. ఏది ఏమైనప్పటి ఈ విషయములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గాని, వారి అనుచరులను గాని నిందించడం సరికాదు. ఎందుకనగా వారు ఎలాంటి దౌర్జన్యము ఎవరిపై కూడ చేయలేదు.

అల్లామా ఇబ్నె సాద్ ఇట్లు వ్రాసిరి. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఖైన్‌ఖా, సవీక్ యుద్ధములో కూడ హజ్రత్ అబూలుబాబ మదీనాలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించు అనుగ్రహము పొందిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 22. బాబ్ ఘజ్వా ఖైన్‌ఖా, ఘజ్వా సియూఖ్, ప్రచురణ దారుల్ హయాత్తురాసుల్ అరబి, బెహ్‌రూత్ 1990)

మక్కా విజయము సందర్భమున అబూలుబాబ, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే ఒంటెపై కూర్చొనిరి. అన్సార్ వర్గము అమ్రూ బిన్ ఔఫ్ పతాకము వారి చేతిలోనే వుండెను. హజ్రత్ అబూ లుబాబ (రజి) యుద్ధములన్నింటిలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే ఉండేవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 349. వ అఖూహుమ అబూలుబాబ బిన్ అబ్దుల్ ముస్జిర్ (రజి) ప్రచురణ దారుల్ హయాత్తురాసుల్ అరబి, బెహ్‌రూత్ 1990)

వారి మరణము గురించి భిన్నాభిప్రాయము గలదు. హజ్రత్ అలీ (రజి) ఖిలాఫత్ కాలములో హజ్రత్ అబూలుబాబ (రజి) మృతి చెందారని కొందరంటారు. మరికొందరు హజ్రత్ ఉస్మాన్ (రజి) అమరులైన తరువాత మృతి చెందినారని అంటారు. హిజ్రి 50వ సం॥ వరకు జీవించి వుండిరని కూడ మరొక కథనము గలదు.

(అల్ అసబాత్ ఫిత్తమీజి అస్సహాబ, సంపుటి 7, పుట 290, అబూలుబాబ బిన్ అబ్దుల్ ముస్జిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1995)


సయీద్ బిన్ ముసయ్యిద్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ ముస్జిర్ ఇలా తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా రోజు ఇలా దుఆ చేసిరి. **అల్లాహుమ్మ అస్‌కినా, అల్లాహుమ్మ అస్‌కినా, అల్లాహుమ్మ అస్‌కినా** ఓ అల్లాహ్! మాపై వర్షంను కురిపించుము. ఓ అల్లాహ్! మాపై వర్షంను కురిపించుము. ఓ అల్లాహ్! మాపై వర్షంను కురిపించుము. అబూలుబాబ నిలబడి ఇలా విన్నవించిరి. ఓ రసూలుల్లాహ్! ఫలములు తోటలోనే ఉన్నవి. కథకుడు ఇలా తెలిపెను. ఆ సమయంలో ఆకాశములో మాకు ఎక్కడ కూడ మేఘాలు కనిపించలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఓ అల్లాహ్! మాపై వర్షమును కురిపించుము. ఎంతగా అనగా అబూలుబాబ దుస్తువులు లేకుండా తన పంట రాశిలోకి నీళ్ళు వెళ్ళకుండా తన దుస్తువులతో అడ్డుకునేంతగా అని దుఆ చేసిరి. మరల ఇట్లనిరి. దుఆ చేసిన కొద్ది సమయంలోనే ఆకాశము నుండి వర్షం కురవడం ప్రారంభించినది. మేఘాలు కమ్ముకున్నాయి, వర్షం ప్రారంభమైనది. వర్షం ప్రారంభము కాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించడం ప్రారంభించిరి. అప్పుడు కొందరు అన్సారులు హజ్రత్ అబూలుబాబ వద్దకు వచ్చి ఇట్లనిరి. ఓ అబూలుబాబ! దేవుని సాక్షిగా చెప్పుచున్నాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా నీవు నీ శరీరము పై ఉన్న దుస్తువులను విప్పి వాటితో నీ పంట రాశిలోకి నీళ్ళు వెళ్ళకుండా అడ్డుకునేంత వరకు ఈ వర్షము కురుస్తూనే ఉంటుంది. అలా హజ్రత్ అబూలుబాబ తన దుస్తువులను విప్పి తన పంట రాశులలోకి వర్షపు నీరు వెళ్ళకుండా అడ్డుకొనుటకు తన దుస్తువులతో సిద్ధముగా నుండెను. అంతలోనే వర్షం నిలిచిపోయినది.

(అస్సునసుల్ కుబ్రా, లిల్ బెహ్‌హుఖి సంపుటి 3, పుట 500, కితాబ్ స్వలాతుల్ ఇస్తస్క బాబ్ ఇస్తస్క బిఘైరి స్వలాతి, వ యౌమిల్ జుముఅతి అలల్ మెంబరి హదీస్ 6530, ప్రచురణ మక్తబర్రషీద్ బెహ్‌రూత్ 2004)

హజ్రత్ అబూలుబాబ తన కుమార్తె కుమారుడు అబ్దుర్రహ్మాన్ బిన్ జైద్ ను ( వీరు హజ్రత్ ఉమర్ (రజి) గారి సోదరుని కుమారులు) ఖర్జూరపు చీలుకలో చుట్ట చుట్టి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దాని చూసి ఓ అబూలుబాబ నీ వద్ద ఉన్నది ఏమిటని? ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ అబూలుబాబ ఓ రసూలుల్లాహ్ ! ఇతడు నా కుమార్తె కుమారుడని, నేను ఇంత బలహీనముగా జన్మించిన వారిని ఎప్పుడు చూడలేదని సమాధానమిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పసి పాపను ఎత్తుకొని తలపై తమ చేతిని పెట్టి దుఆ చేసిరి. ఆ దుఆ ఫలితముగా అబ్దుర్రహ్మాన్ బిన్ జైద్ వరస క్రమములో ఎప్పుడు నిలబడినను అందరికన్న పొడుగుగా కనిపించేవారు. వీరి వివాహం హజ్రత్ అలీ (రజి) మరియు హజ్రత్ ఫాతిమా (రజి) ల కుమార్తె అయినా హజ్రత్ ఉమ్మే కుల్‌సుం మరియు హజ్రత్ ఉమర్ గార్ల కుమార్తె అయినా ఫాతిమాతో జరిపించిరి.

(ఇమ్తిఅల్ అస్‌మా, సంపుటి 6, పుట 146, ఫసల్ ఫి జికర్ ఇస్లాఫా సల్లల్లాహు అలైహి వసల్లం మన్ ఖబల హఫ్సతు, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1999)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో కేవలం ఇద్దరి అనుచరుల గృహాలు మాత్రమే చాలా దూరముగా ఉండేవి. వారిలో ఒకరిది హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ ముస్జిర్ (రజి) గారిది, వీరి గృహము ఖుబ్బాలో ఉండేది. మరొకది హజ్రత్ అబూ అబస్ బిన్ జబర్ గారిది. వీరు బనూ హారిస వర్గీయులతో ఉండేవారు. వీరివురు అసర్ నమాజ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చదువుటకు అక్కడి నుండి వచ్చేవారు.



**(ముస్తద్‌రికు అలా సహిఅయిన్, సంపుటి 1, పుట 309, కితాబు స్వలాతు, మవాఖితు స్వలాతు హదీస్ 703, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహ్‌రూత్ 2002)**

ఇవి అనుచరుల సంఘటనలు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుచు పోవుగాక! జుమా నమాజ్ తరువాత నేను రెండు అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. ఒకటి ప్రత్యక్ష, మరొకటి పరోక్ష జనాజ.

పరోక్ష జనాజ నమాజ్ ఖాజి షహ్‌బాన్ అహ్మద్ ఖాన్ అమరులది. వీరు సవాబ గార్డెన్ లాహోర్‌కు చెందినవారు. వీరి తండ్రి గారి పేరు ఖాజి సులైమాన్. 25 జూన్ 2018వ తేదీన వ్యతిరేకులు వారింట్లోకి ప్రవేశించి వారిపై ఫైరింగ్ చేసి హతమార్చిరి. انااللہ وانا الیہ راجعون۔ వీరికి 47 సంవత్సరాలు. వివరణ ప్రకారం, జూన్ 25 తేది నాడు రాత్రివేళ ముసుగు దరించిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించిరి. ఖాజి గారు వారి శ్రీమతి ఒక గదిలో ఉండగా, వీరి కుమార్తేలు మరో గదిలో ఉన్నారు. ఖాజి గారి భార్య బాత్‌రూంలో నుండి బయటకు వచ్చేసరికి ముసుగు దరించిన ఇద్దరు వ్యక్తులు ఎదురుగా కనిపించిరి. ఆ ముసుగు దరించిన ఇద్దరిలో ఒకరు ఖాజి గారి భార్య తలకు తుపాకి గురి పెట్టి వారిని వారి కుమార్తేలు ఉన్న మరో గదిలోకి తీసుకవెళ్ళిరి. రెండవ వ్యక్తి ఖాజి గారు ఉన్న గదిలోనే ఉ ండెను. అతడు మూడు బుల్లెట్లను ఖాజి గారి కడుపులోకి దింపెను. ఫలితముగా ఖాజి గారు అక్కడిక్కడే మృతి చెందిరి. انااللہ وانا الیہ راجعون۔

వీరు 2001 సం॥లో తమ మిత్రుడు ముహమ్మద్ ఇఖ్బాల్ గారిచే కుటుంబ సమేతంగా బైఅత్ చేసిరి. ఖాజి గారు కాశ్మీర్‌లో గల ముజఫ్ఫరాబాద్‌కు చెందిన వారు. 2001లో లాహోర్‌లో గల సరోబ గార్డెన్ ప్రాంతములో గల నస్తర్ వీధికి వీరు తమ మకాంను మార్చిరి. అంతకు ముందు కొన్ని రోజుల వరకు లాహోర్‌లో గల టౌన్ షిప్‌లో కూడ ఉన్నారు. ఖాజి షోఅబాన్ గారు అంగవైకల్యము గల పిల్లల పాఠశాలను నిర్వహిస్తున్నారు. పాఠశాల భవనపు పై అంతస్తులోనే వీరు నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం వారి ఇంటి నివాసపు యొక్క క్రింది భాగములో నిర్మాణ పనులు కొనసాగుచున్నవి. సెటరింగ్ కూడ జరుగుచున్నది. ఈ సెటరింగ్ గదిలోనే ముసుగు దరించిన దుండగులు ముందే వచ్చి దాచుకొనిరి. సమయం చూసుకొని దాడి చేసిరి.

వీరు అనేక విశిష్టతలను కలిగి ఉన్నారు. బైఅత్ తరువాత ఖాజి గారు చాలా విధేయులు, సత్కార్యులుగా తేలినారు. ఖిలాఫత్ పట్ల అమితాభిమానము, ప్రగాఢ సంబంధము కలిగివుండిరి. తాను, తన కుటుంబ సభ్యులు ఖిలాఫత్‌తో ముడిపడి వుండాలని వీరు తమ ఇంట్లో ఎమ్.టి.ఏ. తిలకించుటకు డిష్ అంటీనా పెట్టించిరి. చందాలు, ఇతర ధన త్యాగములలో చాలా ముందుండేవారు. సదర్ మజ్లిస్ యొక్క కార్యవర్గములో వీరు ఎం.టి.ఏ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి పారితోషికం తీసుకోకుండానే డిస్ ఆంటినాలను బాగు చేసి ఇచ్చేవారు. ఖాజి గారి వివాహం వారి సమీప బంధువులలోనే జరిగింది. ఇరు వంశాలలో కేవలం ఖాజి గారు, వారి శ్రీమతి, వారి పిల్లలే అహ్మదీయులు. వీరు అహ్మదీయులైనందున ఇరువురి కుటుంబసభ్యులు వీరిని ద్వేషించడం ప్రారంభించిరి. కొన్ని రోజుల క్రితమే ఖాజి గారి బావమర్ది వీరి ఇంటికి వచ్చి మీరు మిర్జాయిలలో చేరినట్లు తెలిసిందని ప్రశ్నించెను. ఆ సమయంలోనే అతని దృష్టి ఇంటి పై కప్పుకు ఉన్న డిష్‌పై పడగానే దానిని తీసువేయుటకు ప్రయత్నించెను. ఖాజి గారు అతనిని అడ్డుకోవడంతో అతడు కఠిన పదజాలమును ఉపయోగించిరి. ఆ తరువాత అతడు తన సోదరితో మీ వివాహం రద్దు అయిపోయినది. ఎందుకనగా నీ భర్త మిర్జాయీలలో కలసినాడు. కావున నీవు నాతో పాటు మన ఇంటికి రమ్ము అని పిలిచెను. అప్పుడు ఖాజి గారి భార్య కూడ తన సోదరునితో నేను కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించాను, కావున నేను స్వచ్ఛమైన ముస్లిం మహిళను, అదే విధముగా నా భర్తను కూడ స్వచ్ఛమైన ముస్లింగానే పరిగణిస్తున్నాను, కావున నేను నీతో ఎక్కడికి రానని సమాధానం ఇచ్చిరి. ఖాజి గారి భార్య ఇలా తెల్పిరి. ఖాజి గారికి చాలా కాలం నుండి బెదిరింపులు వస్తుండేవి. వాటి వలన వారు చాలా ఆందోళన చెందేవారు. కొన్ని రోజుల నుండి మౌనంగా ఉండడం ప్రారంభించిరి. ఇంట్లో నుండి తక్కువగా బయటకు వెళ్ళేవారు. ఖాజిగారు తన భార్యతో ముందు జాగ్రతగా ఇలా తెల్పిరి. ఒకవేళ నాకు ఏదైన జరిగినచో ముందుగా సదర్ గారికి సమాచారం అందించుము. కావున వారు అమరులైన వెంటనే విషయాన్ని ఖాజి గారి భార్య సదర్ గారికి మరియు జమాఅత్ పదవి దారులకు కూడ సమాచారం అందించారు. అంతక్రియల సమయంలో వారి అహ్మదీయేతర బంధువులు అధిక సంఖ్యలో వచ్చినను ఖాజి గారి భార్య ఎంతో ధైర్యాన్ని ప్రదర్శిస్తూ అహ్మదీయులే జనాజ నమాజ్ చదువించెదరు, అహ్మదీయులే వారిని సమాధి చేయుదురని ప్రకటించిరి. ఖాజి గారి కొందరు అహ్మదీయేతర మిత్రులు మస్జిద్ బైఅతు అన్నూర్‌లోకి కూడ వచ్చారు. కాని వారు జనాజ నమాజ్ చదువలేదు. ఖాజి గారి భార్య మరియు పిల్లలు కూడ జనాజతో ఖబ్రస్తాన్ వరకు వెళ్లిరి.

వీరి జ్ఞాపకముగా ఖాజి గారిభార్య గౌ॥ షహనాజ్ షహబాన్ వయస్సు 40 సంవత్సరాలు, మరియు ముగ్గురు కుమార్తెలు కరన్ 19 సం॥, సద్రా షహబాన్ 18, మలాఇకా 11 సం॥ లను వెనుక వదిలినారు. ఈ ముగ్గురు కుమార్తేలు పోలియా వలన కొంత అంగవైకల్యమును కల్గి ఉన్నారు. అల్లాహ్ వారందరికి సంరక్షకునిగా వుంటూ వారిని అన్ని రకాల ఇబ్బందుల నుండి రక్షించుగాక! ఖాజీ గారి స్థాయి అంతస్థులను పెంచుచు పోవుగాక!

ప్రత్యక్ష జనాజ అయినా రెండవ జనాజ గౌ॥ అమ్తుల్ హై బేగం తండ్రి సేఠ్ ముహమ్మద్ ఘౌస్ గారిది. జూన్ 23వ తేదీన వంద సంవత్సరముల కంటే ఎక్కువ ఆయువు పొంది మృతి చెందిరి. انااللہ وانا الیہ راجعون۔ . వీరి తండ్రి సేఠ్ ముహమ్మద్ ఘౌస్ గారికి రెండు విశిష్టతలు గలవు. మొదటి విశిష్టత ఏమిటనగా, వారు అనుచర వర్గీయులలో లేకున్నను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) వారి జనాజను ఖాదియాన్‌లో గల బెహ్‌స్తియే మఖ్బరలోని అనుచరుల జనాజ భాగంలో సమాధి చేయుటకు అనుమతినిచ్చిరి.

(తారీఖే అహ్మదియ్యాద్, సంపుటి 14, పుట 211)

రెండవ విశిష్టత ఏమిటనగా, అస్‌హాబే అహ్మద్ పుస్తకములో ఈ విధముగా వ్రాసి యున్నది. గత 42 సం॥ అదృష్టవంతులో సేఠ్ ముహమ్మద్ ఘౌస్ గారు మొదటి అదృష్టవంతులు. ఎందుకనగా ఇంతకాలము తరువాత సరిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పార్థివ దేహంను జనాజ నమాజ్ కోసం పెట్టిన ప్రాంతములోనే సేఠ్ ముహమ్మద్ ఘౌస్ గారి పార్థివ దేహంను పెట్టి జనాజ నమాజ్ చదువించడం జరిగింది. ఆ సమయంలో హజ్రత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫాన్ గారు బహుశా టెబుల్‌పై లేదా కుర్చీపై నిలబడి ఎలుగెత్తి ఇందుకు సాక్ష్యమునిచ్చిరి.

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 9, పుట 268–269, సీరత్ హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాన్ (రజి).

అమ్తుల్ హై గారి నిఖా సమయంలో వారి తండ్రి సజీవముగానే ఉన్నా కూడ వారి కోరిక మేరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) వలీ గా వ్యవహరిస్తూ స్వయముగా నిఖా చదువించారు. తమ ప్రసంగములో హుజూర్ గారిట్లు తెల్పిరి. సేఠ్ గారి చిన్న కుమార్తే అమ్తుల్ హై గారి నిఖాను నేనిప్పుడు ప్రకటిస్తున్నాను. ఈ నిఖా ఖాన్ సాబ్‌గా పిలువబడే డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారి చెల్లెలి కుమారుడైనా ముహమ్మద్ యూనుస్‌తో నిశ్చయించడం జరిగింది. ఈ వివాహంలో కూడ సేఠ్ గారు స్వచ్ఛతకు ప్రాముఖ్యతనిచ్చారు. సామాజిక పరంపర విభేదాల వలన వీరి కుమార్తే వివాహంను హైద్రాబాద్‌లో జరిపించమని సూచించగా వీరు మాత్రం తమ కుమార్తే వివాహం ఖాదియాన్‌లో గాని, పంజాబ్ రాష్ట్రంలో మరెక్కడైన గాని జరిపించమని విన్నవించుకొనిరి. ఫలితముగా ఖాదియాన్‌కు ఈ కారణముగా పదే పదే రావడం కోసం మార్గం సుమగమవునని కూడ తెల్పిరి. ముహమ్మద్ యూనుస్ గారిది దిల్లి ప్రక్కన ఉన్నటు వంటి కర్నాల్ ప్రాంతము. వారికి హైద్రాబాద్ కన్న ఖాదియాన్ చాలా దగ్గరగా ఉండును. సేఠ్ గారి వంశము ఎంతో వినమ్రత గల వంశము. వారి ఇంటి ఆడపడుచులతో, మా ఇంటి ఆడపడుచులకు, వారి కుమార్తెలతో, నా కుమార్తేలకు, వారి కుమారులతో నా కుమారులకు ఒక స్వచ్ఛమైన సత్సంబంధము గలదు. ఒక రకముగా చూసినచో మేమందరము ఒకే కుటుంబ సపరివారులుగా ఉంటాము. మా పట్ల వారు, వారి పట్ల మాకు ఎలాంటి మొహమాటం లేకుండా ఉన్నాము. అంతేగాకా ఒకరి కుటుంబ వివాహాది కార్యములను, సంతాపములను తమ వివాహాది కార్యములుగా, సంతాపములుగా భావించుకుంటాము. సేఠ్ గారి కుమార్తే వివాహం ముహమ్మద్ యూనుస్ తండ్రి అబ్దుల్ అజీజ్ నివాసం లాడ్ గ్రామము, కర్నల్ జిల్లాతో ఒక వెయ్యి రూపాయల మెహర్‌తో నిశ్చయించడమైనది. ఖలీఫా సాని గారు ఈ విధముగా తెల్పిరి. సేఠ్ గారు తన కుమార్తే వివాహమునకు నన్ను వలీగా వ్యవహరించమని కోరినారు.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 3, పుట 553)

అమ్తుల్ హై గారు నమాజ్, ఉపవాసములను క్రమంగా పాటించేవారు. ఖిలాఫత్ పట్ల విధేయత వహించేవారు, మంచి వినమ్రత కలిగివుండిరి. చాలా పుణ్యస్తురాలు, వీరు వృద్ధాప్యంలో ఉన్నా కూడ నన్ను కూడ కలుసుటకు పదే పదే వచ్చేవారు. ఎంతో వినమ్రతను ప్రదర్శించెవారు. వసియ్యత్ చేసిరి. ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు, చాలా మంది మనుమలు, మనవరాళ్లు వెనుక వున్నారు. వారు ముహమ్మద్ ఇద్రీస్ (హైద్రాబాది) జర్మని గారి తల్లి. వీరి ఒక మనుమడు గౌ॥ మునవ్విర్ ఇక్కడే ఉంటూ, ఖుద్దాముల్ అహ్మదియ్యలో సేవలందిస్తున్నారు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెచుగాక! వారి సంతానము ఖిలాఫత్ పట్ల నిజమైన, స్వచ్ఛమైన సంబంధమును కొనసాగింతురు గాక! (ఆమీన్).

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

## ఖత్మే నభువ్వత్ మరియు అహ్మదియ్యా జమాఅత్ :

అహ్మదియ్య జమాఅత్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యాన్ కాదని నిరాకరిస్తుందా?

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి పవిత్ర జమాఅత్ సందేశహరుల ఆమోదయోగ్యలైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛమైన హృదయంతో ఖాతమున్నబియ్యాన్ అని విశ్వసిస్తుంది. కావున ఈ విషయమై అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇలా తెల్పినారు:

(1), అనగా, మన పటిష్ట విశ్వాసమేమనగా, మన సందేశహరులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర ప్రవక్తలందరి కన్న ఉత్తములు, గొప్పవారు. వారు (స) ఖాతముున్నబియ్యాన్ (ప్రవక్తల నాయకులు) గతించిన మానవజాతి మరియు ప్రళయకాలం వరకు రాబోవు వారందరిలో వారు (స) ఉత్తములు, శ్రేష్టులు. (తబ్లీఘ్ పుట :387)

(2), అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు కారని, సయ్యిద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త మరియు ప్రవక్తల నాయకులని మేము విశ్వసిస్తున్నాము.

(అయ్యామే సులహ్: పుట 86)

**మన అభిమతం: -**

(3), మా అభిమత సారంశము, ఉద్దేశం కేవలం లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్,

ఈ ప్రాపంచిక జీవితంలో మేము కల్గి ఉన్నటువంటి విశ్వాసం మరియు అల్లాహ్ తాలా కృపానుసారం పరలోకమునకు కూడ తీసుకవెళు ృ విశ్వాసం ఏమనగా, సయ్యిద్నా వ మౌలానా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యాన్ (ప్రవక్తల నాయకులు) మరియు ఖైరుల్ ముర్సలీన్ ( సందేశహరులలో శ్రేష్టులు) వీరి హస్తాల ద్వారనే ధర్మం సంపూర్ణతకు చేరుకుంది. **(ఇజాలే అవ్హాం, పుట: 137, రూహాని ఖజాయిన్ ప్రకారం పుట: 170)**

(4), వైభవోపేతుడైన అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. నేను అవిశ్వాసున్ని కాదు. లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్‌యే నా అభిమతం. మరియు వలా కిన్ రసూలుల్లాహ్ వ ఖాతమన్నబియ్యాన్ అనే సూక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వర్తించు విధానం పట్ల నా విశ్వాసమేమనగా,........ నా ఏ అభిమతం కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను భిన్నముగా లేదు. ఒకవేళ ఎవరైనా అలా భావించినచో అది వారి తప్పిదమే అవుతుంది.

( పుట: 7 )

మరే వ్యక్తి అయినా నేటికి నన్ను అవిశ్వాసుడని ఊహించుకొని నాపట్ల అవిశ్వాస తిర్మాణాలు (ఫత్వాలు) చేపట్టే కార్యక్రమాలను విరమించుకోనిచో మరణించిన తరువాత అతడు ప్రశ్నించబడునని తప్పకుండా గుర్తుంచుకోవాలి. వైభవోపేతుడైన అల్లాహ్ సాక్షిగా తెల్పునదేమనగా, అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల నాకున్నటువంటి విశ్వాసంను తెలుసుకోదలచినచో నేటి కాలంలో ఉన్న అందరి విశ్వాసంను త్రాసులో ఒక పల్లము నందు, నా విశ్వాసంను మరో పల్లము నందు పెట్టినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నా విశ్వాస పల్లమే భారిగా ఉండును.

(కరామాతే సాదిఖీన్ పుట 25, రూహాని ఖజాయిన్ ప్రకారం సంపుటి 7, పుట 67)

(5), "మేము ముసల్మానులం, దైవ గ్రంథమైన పవిత్ర ఖుర్ఆన్ పట్ల పూర్తి విశ్వాసంను కల్గి ఉన్నాము. సయ్యిద్నా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రవక్త మరియు అతని సందేశహరుడు అనునది మా విశ్వాసం. అదే విధముగా వారు తెచ్చిన మన ధర్మము ఇతర ధర్మాల కన్న ఉత్తమమైనది. అంతేగాకా వారు ఖాతముల్ అన్బియా అని మా విశ్వాసం. "

(మవాహిబుర్రహ్మాన్, అరబి పదజాల అనువాదం, పుట 66)

(6), అల్లాహ్ తాలా తెల్పిన ఈ విషయంపై **వలా కిన్ రాసులల్లాహి వ ఖాతమన్నబియ్యాన్** మేము స్వచ్ఛమైన, సంపూర్ణమైన విశ్వాసాన్ని కల్గి ఉన్నాము.

(ఏక్ గల్తి కా ఇజాలా)

మరల స్పష్టపర్చునదేమనగా, ఒక వ్యక్తి బైఅత్ చేయునప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమన్నబియాన్ అని స్వచ్ఛమైన హృదయంతో స్వీకరించనంత వరకు ఆ వ్యక్తి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినట్లు భావించబడదు. జమాఅత్‌లో చేరు ప్రతి ఒక్కరితో బైఅత్ తీసుకోనునప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియాన్‌గా విశ్వసించుచున్నట్లుగా ఆమోదింపజేయడం జరుగుతుంది.

మరల అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇలా రచించిరి:

"అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక అరుదైన గౌరవం కల్పించడం జరిగింది. ఒకవైపు ప్రవక్తృత్వపు మహాత్యములన్ని వారి (స)లో పరిపూర్ణించగా, మరోవైపు వారి (స) (ధర్మ శాస్త్రము ) తరువాత మరే విధమైన నూతన ధర్మశాస్త్రమును తీసుకవచ్చే ప్రవక్తగాని, సందేశహరుడుగాని రాలేదు. అంతేగాకుండా మరే ప్రవక్త కూడ వారి (స) సమాజం కాదని బయటి నుండి రాలేదు. ఈ అర్థాల రీత్యా వారు (స) ఖాతముల్ అన్బియా అనబడుదురు. "

(చష్మయే మఅరుఫత్, పుట 9, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 380)

మరల ఇట్లు రచించిరి:

" ఈ సూక్తి (ఖాతమన్నబియ్యాన్) సారంశమేమనగా, ఒకవేళ ధర్మశాస్త్ర రహిత ప్రవక్తృత్వమే అయినా కూడ ఆ స్థాయిని ఏ వ్యక్తి కూడ నేరుగా పొందుటకు అనుమతి నిరాకరించడమైనది. కాని ముహమ్మదియ్య ప్రవక్తృత్వపు దివ్వేలతో అనుసందానించుకొని, అనుగ్రహించుకున్నచో అనగా ఒకవైపు నుండి సమాజంనకు చెందిన వ్యక్తిగా, మరొకవైపు అనుసందానించుకున్నందున ముహమ్మదియ్య ప్రవక్తృత్వ అనుగ్రహముల విశిష్టతలను తనలో ఏర్పర్చుకోవాలి. "

(రియూయాయూ ముబాహిస బటాల్వి వ చక్డాల్వి పుట: 7)

మరల వారిట్లు తెల్పిరి:

" నా దృష్టిలో ప్రవక్తృత్వమనగా నవూజుబిల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పోటిగా నిలబడి ప్రవక్తృత్వపు వాగ్దానం చేయడం గాని, లేదా నూతన ధర్మశాస్త్రమును తీసుకరావడం గాని కాదు. ప్రవక్తృత్వమనగా నా దృష్టిలో కేవలం అధికముగా దైవ సంభాషణలు, సువార్తవాణుల పరంపర కొనసాగడం. అది కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలన పొందగలగాలి. కావున మీరు ముందు నుండే దైవ సంభాషణల పరంపరకు సముఖముగా ఉన్నారు. కావున ఇక్కడ కేవలం ఇదొక పర్యాయ పదమనబడును. అనగా ఏ పరంపరను మీరు సంభాషణల, సువార్తవాణులని నామకరణం చేశారో దాని అధికతను నేను దైవాదేశము ప్రకారము ప్రవక్తృత్వము అని చేయడం జరిగింది"

(అనుబంధము హఖీఖతుల్ వహి పుట : 68)

పై ఆధారముల ద్వారా బహిర్గతమవునదేమనగా అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల దృష్టిలో కూడ హజ్రత్ ముహమ్మద్ (ఖాతమున్నబియ్యాన్) సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎవరు కూడ స్వతంత్రముగా ప్రవక్త కాలేరు, ఎలాంటి నూతన ధర్మశాస్త్రమును తీసుకరాలేరు.

కాని వారి(సల్లల్లాహు అలైహి వసల్లం) సమాజికునికి, వారి అనుగ్రహం వలన ప్రవక్తృత్వము ఒక స్థాయి లభించును. అందుకు వారి (స) సమాజికుడు కావడం తప్పనిసరి. ఇలాంటి ప్రవక్తృత్వమునే వారు ప్రకటించారు. ముహమ్మదియ్య ప్రవక్తృత్వపు అనుగ్రహం ఉన్నందున వలన ఈ ప్రవక్తృత్వము కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తృత్వమునకు ఇది ఒక నీడ లాంటిది. అంతేగాని ఇది క్రొత్తది కాదు, వారి (స) ప్రవక్తృత్వము నుండి వేరు కాదు.

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇలా తెల్పుచున్నారు:-

'' మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను

ఖాతమున్నబియ్యాన్‌గా విశ్వసించడం లేదని నాపై, నా జమాఅత్‌పై ఆరోపణ చేయడం జరుగుతుంది. వాస్తవానికి మాపై ఇదొక పెద్ద అపవాదం. మేము ఎంతటి నమ్మకముతో, ఎంతటి పటిష్టతతో, ఎంతటి వివేకముతో, ఎంతటి దూరదృష్టితో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని విశ్వసించుచున్నామో అందులో చివరికి లక్షవ వంతు కూడ ఇతరులు విశ్వసించడం లేదు. "

(అల్ హాఖం మార్చి 17, 1905)

## ఖాతమున్నబియ్యాన్ అనే పదానికి అర్థం:-

"ఖాతమున్నబియ్యాన్" అనే పదానికి "ప్రవక్తల ముద్ర" అని అర్థం. ఏ విధముగానైతే ముద్ర కాగితంపై తన రూపమును చిత్రించునో అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడవడం వలన మానవుని శక్తి సామర్థ్యముల మేరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వపు రూపము అతనిలో చిత్రించబడును.

ఒక విధముగా చెప్పదలచినో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇతర ప్రవక్తల విషయంలో ఒక ప్రత్యేకమైన విశిష్టతను ఇవ్వడం జరిగింది. అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తృత్వమును కల్పించును. అంతేగాకా వారి(స)ని సంపూర్ణముగా అనుసరించినచో ప్రవక్తృత్వపు స్థాయికి కూడ చేరుకోవచ్చును. ఒకవేళ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విశిష్టత, ఈ ఘనత లేదని భావించినచో ఇతర ప్రవక్తలకు భిన్నముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు మనము గర్వ వించదగిన ఎలాంటి విశిష్టత లేదని భావించవలసి వచ్చును. కాని ఖాతమున్నబియ్యాన్ అనే ఈ అర్థానికి కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి ధర్మ శాసనులు కావడం కూడ తప్పనిసరి. అనగా వారే చివరి ధర్మ శాసన గ్రంథకర్త. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరో నూతన ధర్మ శాస్త్రమును తీసుకవచ్చు ప్రవక్త మరొకరు లేరు.

**మా కాన ముహమ్మదున్ అబా అహదిన్ మిన్ రిజాలికుం వలాకిన్ రసూలుల్లాహి వ ఖాతమన్నబియ్యాన్** (అల్ అహజాబ్:41)

అనే సూక్తిలో ఖాతమున్నబియ్యాన్ అనే పదము పొగడ్తతో కూడిన స్థానములో వచ్చినది. ఖాతమ్ అనే పదానికి అర్థం ముద్ర.

లాకిన్ అనే పదము సంశయనివారణకు ఉపయోగించబడినది. అనగా లి రఫిఇ తవహ్హుమిన్ నాషిన్ అన్ కలామిన్ సాబికిన్ అర్థం గత సంభాషణలో తలెత్తిన ఆరోపణ లేదా అనుమానమును నివృత్తి చేయడం కోసం ఉపయోగించబడుతుంది.

సూక్తి మొదటి భాగములో శారీరబంధమైన పితృత్వం వ్యతిరేకిస్తూ లాకిన్ అనే పదం ద్వారా ఆధ్యాత్మిక పితృత్వంను అంగీకరింప జేయడం జరిగింది.

ఖాతమ్ అనే పదము ఒకవేళ సరైన స్థానములో ఉపయోగించినచో దాని అర్థం ఇలా వచ్చును. " ఈ పదమును ఎవరినుద్దేశించి ఉచ్చరించెదమో వారి ప్రభావం వలన వారి వలే ఒక సమాజం ఉద్భవించును." ఒకవేళ ఖాతమ్ అనే పదము సరైన స్థానములో ఉపయోగించనిచో దాని అర్థం కేవలం జాతీయభావము నిచ్చును. అదే విధముగా ఖాతమ్ అనే పదం ఏ వ్యక్తికోసం ఉచ్చరించబడుతుందో ఆ వ్యక్తి యొక్క విశిష్ట లక్షణములను అది బహిర్గతం చేస్తుంది.

ఉదా॥ (1) ఓ అలీ! నేను ఖాతముల్ అన్బియాను, నీవు ఖాతముల్ అవ్‌లియావు.

(2) హజ్రత్ అబ్బాస్ (రజి) కు ఖాతముల్ ముహాజిరీన్ (వలసవాదుల నాయకుడు) అనే బిరుదునివ్వడం జరిగింది.

కావున ఇన్ని ఆధారాలు ఉన్నా కూడ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మరియు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యాన్ గా విశ్వసించడం లేదనడం ఖచ్చితముగా ఇదొక అసత్యము, అపవిత్ర నిందారోపణయే అనబడును.

ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎలాంటి ప్రవక్త రాడనేది ఖాతమున్నబియ్యాన్ అర్థమైనచో హజ్రత్ ఈసా అలైహిస్సలాం అవతరణ గూర్చి ఉలమాలు కల్గివున్న అభిమతం కూడ అసత్యమగును. ఎందుకనగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఒక ప్రవక్త. వారు ఒక ప్రవక్త స్థాయిలోనే అవతరించెదరు.

(హజజుల్ కరామా, పుట 426)

హజ్రత్ ఇమామ్ జలాలోద్దీన్ సయూతి గారి వాఖ్యము ఇలా గలదు.

వ మన్ ఖాల బిసల్‌బి నుబువ్వతిహీ ఫఖద్ కఫర హఖ్ఖన్

( హజజుల్ కరామా, పుట :131).

అనగా ఎవరైతే హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గూర్చి వారు చివరి కాలంలో ప్రవక్తృత్వం నుండి తొలిగించబడి వచ్చెదరని భావించెదరో వారు నిస్సంకోచముగా అవిశ్వాసులు.

ఫహువ అలైహి స్సలాము వ ఇన్ కాన ఖలీఫతన్ ఫిల్ ఉమ్మతిల్ ముహమ్మదియ్యతి ఫ ఉవ రసూలున్ వ నబియ్యున్ కుర్ర అలా హాలిహి.

(హజజుల్ కరామా, పుట: 426)

అనగా, ఈసా అలైహిస్సలాం (అవతరణ సమయంలో) ముహమ్మదియ్య సమాజానికి ఖలీఫాగానే అవతరించినప్పటికి వారు పూర్వము వలే ప్రవక్త మరియు సందేశహరులుగానే ఉండెదరు. కొందరు వారిని గూర్చి వారు కేవలం సమాజికుడిగానే అవతరించును గాని ప్రవక్తగా, సందేశహరుడిగా అవతరించడని భావించెదరు ఇది సరికాదు. ఎందుకనగా ప్రవక్తృత్వము మరియు సందేశహరుత్వం ఎంతటి గొప్ప అనుగ్రహములనగా అవి మరణం తరువాత కూడ అంటిపెట్టుకొనియే ఉండును.

కావున ఒకవేళ ఖాతమున్నబియ్యాన్ అనే పద అర్థము అన్ని రకాల ప్రవక్తృత్వములను నివారించడమే అయినచో హజ్రత్ ఈసా అలైహిస్సలాం కూడ అవతరించలేరు. కాని ఒకవేళ మీరు పూర్వపు ప్రవక్త అవతరించవచ్చును కాని క్రొత్తగా ఎవరు కూడ ప్రవక్తగా అవతరించరని ప్రచారం చేస్తున్నచో మేము మీకు ఎంతో సవినయముగా తెలియజేయునదేమనగా, ఏ విధముగానైతే మీరు అన్నబియ్యాన్ అనే పదంలో పూర్వపు ప్రవక్తను మినహాయించారో అదే విధముగా ఒక ధర్మాశాస్త్ర గ్రంథ రహిత మరియు సమాజికుడైన ప్రవక్తకు కూడ ఆ మినహాయింపు వర్తిస్తుంది.


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

చేయుచుండిరి. మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చినందున మీ ఇమామత్ (సారథ్యం) ముగిసిందని హజ్రత్ అబూబకర్ (రజి)కు సంకేతములు ఇచ్చుచుండిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) సారథ్య స్థానము నుండి వెనుకకు వచ్చిరి. నమాజ్ పూర్తి అయిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ ! నేను నమాజ్ చదువించమని నీకు బాధ్యత అప్పగించిన తరువాత నీవు ఎందుకు వెనుకకు వచ్చితివి?అని ప్రశ్నించగా, హజ్రత్ అబూబకర్ (రజి) ఓ రసూలుల్లాహ్ ! అల్లాహ్ ప్రవక్త ఉండగా అబూఖహాఫ తనయుడు ఎలా నమాజ్ చదువించగలడు? అని సమాధానమిచ్చిరి. తదుపరి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల వైపు తిరిగి మీరు ఏ ఉద్దేశముతో చప్పట్లు కొట్టారు?. నమాజ్‌లో ఉండగా చప్పట్లు కొట్టడం సముచితము కాదు. ఒకవేళ నమాజ్ సమయములో ఏదేని విషయమును చెప్పదలచినచో చప్పట్లు కొట్టుటకు బదులు సుబ్‌హానల్లాహ్ అని అల్లాహ్‌ను స్మరించుకొనుము, అప్పుడు ఇతరులు ఆ విషయమును సహజముగానే అర్థం చేసుకొందురని హితబోధ చేసిరి. అంతేగాని వారు (స) నమాజ్‌లో అనవసర ప్రదర్శనను ఏమాత్రం ఇష్టపడేవారు కాదు.

ఒకసారి వారు ఇంట్లోకి వెళ్ళినప్పుడు రెండు స్తంభాల మధ్య ఒక తాడు వేలాడదీసి ఉండడంను చూసి, ఈ త్రాడును ఎందుకు కట్టారని అడిగిరి. అందుకు అనుచరులు ఈ త్రాడు హజ్రత్ జునైబ్ (రజి) గారిదని, ప్రార్థనలు చేయుచూ అలసిపోయినప్పుడు ఈ త్రాడును సహాయముగా తీసుకొందురని తెలిపిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా చేయకూడదు. ఈ త్రాడును విప్పివేయుము, మనస్సు తేలికగా ఉన్నంత వరకే ప్రతి ఒక్కరు నమాజ్ సలపాలి గాని, అలసటకు గురి అయినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని, ఇలాంటి ప్రదర్శనతో కూడిన నమాజ్‌లు నిష్ప్రయోజనమని తెల్పిరి.

అన్యారాధనను వారు (స) పూర్తిగా ద్వేషించేవారు. అంతిమ ఘడియలలో మృత్యువుతో పోరాడుతున్న సమయంలో ఒకసారి వారు కుడివైపునకు తిరిగేవారు, మరొకసారి ఎడమవైపునకు తిరిగేవారు. ఆ సమయంలో వారిట్లు తెల్పిరి. " తమ సందేశహరుల సమాధులను ప్రార్థనాలయాలుగా మార్చుకున్న యూదులు, క్రైస్తవులపై అల్లాహ్ శాపము పడుగాకా ! " అనగా వారు సందేశహరుల సమాధులకు సాష్టాంగములు చేయుదురు, కోరికలు తీర్చమని వేడుకొందురు. వారి భావమేమనగా " ఒకవేళ నా జాతి వారు నా తదనంతరం ఇలాంటి కార్యములకు పాల్పడినచో నా దుఆల ఫలములు వారికి లభించవని అర్థం. " అల్లాహ్ గౌరవార్థ ప్రస్తావన వారి జీవిత చరిత్ర సంఘటనలలో వివరించబడెను. వారు విగ్రహాలను దూషించుటను విడనాడినచో మక్కా ప్రజలు అన్ని రకాల లాంచనాలను వారి ముందు ప్రవేశపెట్టుటకు ప్రతిపాదించిరి. వారి పిన్నాన్న అబూతాలిబ్ ఇందుకు మధ్య వర్తిత్వము వహిస్తూ ఒక సందర్భమున ''ఒకవేళ నీవు ఈ చిన్న విషయమును కూడ అంగీకరించనిచో, నేను నీకు సహాయము చేస్తున్నందుకు నా జాతి ప్రజలు నన్ను వదిలివేయుదురని " హెచ్చరించిరి. అందుకు హుజూర్ (స) ఓ పిన్నాన్న ! ఒకవేళ వీరు సూర్యున్ని నా కుడిచేతిలో, చంద్రున్ని ఎడమ చేతిలో పెట్టినను నేను ఏకేశ్వరుడైన అల్లాహ్ ఏకత్వ ప్రచారమును వదలలేను అని సమాధానమిచ్చిరి.

మరొక సందర్భములో ఒహద్ యుద్ధములో ముసల్మానులు గాయపడి చెల్లాచెదురైన స్థితిలో, ఒకవైపు వారు (స) ఒక పర్వతము అంచున సేదాతీరుచుండగా, మరోవైపు శత్రువులు తమ ఆయుధబలంతో ముస్లిందల వెన్ను విరిచితిమనే ఆనందముతో నినాదములు చేయుచుండిరి. ఆ సమయములో అబూసుఫ్యాన్ **అ అలు హుబుల్, అ అలు హుబుల్** అనగా హుబుల్ వైభవము గొప్పది, హుబుల్ వైభము గొప్పది అని నినాదాలు చేయుచుండగా శత్రువుఖుల కంట పడకుండా తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం దాగివున్న అనుచరులను **అల్లాహ్ అ అలా వ అజల్లు, అల్లాహ్ అ అలా వ అజల్లు** అనగా అల్లాహ్‌యే గొప్పవాడు, వైభవోపేతుడు, అల్లాహ్‌యే గొప్పవాడు, వైభవోపేతుడని సమాధాన మివ్వమని ఆదేశించిరి. వాస్తవానికి ఆ సమయంలో వారు దాగి ఉండడమే వారి ప్రాణాలకు సురక్షితము అయినా కూడ వారు తమ ప్రాణాలను లెక్క చేయలేదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ పట్ల గల అభిమానమును తెలుపు మరో ఉదాహరణ వారి జీవితములో ఇలా గలదు. ఇస్లాం కంటే పూర్వము వివిధ మతములలో సామాన్యముగా ఈ క్రింది అభిప్రాయములు ఉండేవి. సందేశహరుల ఆనందము, దు:ఖముల వలన భూమ్యాకాశములలో మార్పులు సంభవించును. ఖగోళములోని అంశాలు వారి ఆధినములో నుండును. ఒక సందేశహరుడు సూర్యున్ని ఆగమని ఆదేశించగానే అది అగిపోయినట్లు వ్రాసి ఉన్నది. మరొకరు చంద్రుని భ్రమనములను నిలిపివేసినట్లు వ్రాసి యున్నది. మరొకరు నదుల ప్రవాహములను దారిమళ్లించినట్లు వ్రాసి యున్నది. కాని ఇస్లాం ధర్మము మాత్రం ఇలాంటి అభిప్రాయాలు తప్పుడువని స్పష్టము చేసింది. ఆపై ఈ వన్నియు పరోక్ష సంకేతములనియు, కాని ప్రజానీకం వాటితో లబ్ధి పొందే బదులు వాటిని తప్పుగా అర్థం చేసుకున్నారని, తప్పుడు భ్రమలో పడిపోయారని పేర్కొన్నది. ఇంతటి స్పష్టమైన సంకేతములు ఉన్నను కొందరి హృదయాలలో ఇంకా అట్టి అభిమతములు నేటికి మిగిలి ఉన్నవి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత కాలంలో వారి కుమారుడు హజ్రత్ ఇబ్రహీం (రజి) రెండున్నర సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. ఆ రోజే దైవికముగా సూర్యగ్రహణం కూడ సంభవించెను. ఆ సమయంలో కొందరు వ్యక్తులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమారుని మరణం వలనే సూర్యున్ని మబ్బులు కప్పిపుచ్చాయని మదీనాలో పుకార్లు పుట్టించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగానే వారు ఆనందించలేదు, పైగా మౌనంను పాటించలేదు. అట్టి పుకార్లను పూర్తిగా ఖండించుచూ ఇలా ప్రసంగించిరి. సూర్యచంద్రులు అల్లాహ్ ద్వారా నియమిత కాలమును తెలుపు కొలమానములు మాత్రమే. ఒక గొప్పవ్యక్తి లేదా సాధారణ వ్యక్తుల జనన మరణాలతో వాటికి ఎలాంటి సంబంధము లేదు.

(బుఖారి, కితాబుల్ కుసూఫ్ )

అరబ్ ప్రాంత ఆచారము ప్రకారము ఎవరైనా ఒకరు ఫలాన నక్షత్రము ఫలాన బురుజులో ఉన్నందున మనపై వర్షం కురిసిందని అనినచో హుజూర్ సల్లల్లాలాహు అలైహి వసల్లం ముఖ కవళికలు మారిపోయేవి. పైగారు వారిట్లు అనేవారు. ఓ ప్రజలారా! అల్లాహ్ శు భములను ఇతర వస్తువులతో ఎందుకు అంటగట్టెదరు?. అల్లాహ్ నియమించిన చట్టం ప్రకారము వర్షం మొ॥నవి సంభవించును గాని ఒక దేవి, దేవతా లేదా ఇతర ఆధ్యాత్మిక శక్తి ప్రభావముతో అవి సంభవించవు.
( ముస్లిం కితాబుల్ ఈ మాన్, బాబ్ కుఫ్ర్ మన్ ఖాల మతర్నా బినౌఇన్)

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,
*"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 02 AUG 2018 Issue No. 31

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

**హుజూర్ (స) దైవభీతి:-**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితమంతయు అల్లాహ్ ప్రేమలో మునిగినట్లు మనకు స్పష్టముగా కనిపించును. అనేక సామాజిక బాధ్యతలు ఉన్నాకూడ రాత్రింభవళ్ళు దైవారాధనలో నిమగ్నమయ్యేవారు. అర్థరాత్రి తరువాత వారు దైవారాధనకు లేచి ఉదయం వరకు ప్రార్థన చేసేవారు. ఒక్కోసారి వారి పాదాలు కూడ వాచిపోయేవి. వారిని చూసేవారికి వారిపై దయ కలిగేది. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. అటువంటి సందర్భములో ఒకసారి నేను ఓ రసూలుల్లాహ్! మీరు ఇప్పటికే దైవ సన్నిధిలో చోటు పొందితిరి. అయినా కూడ మీరు మీ ఆత్మను ఎందుకు కష్టపెడచున్నారని విన్నవించుకున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఆయిషా! **అఫలా అకూను అబ్దన్ షకూర** అనగా నేను దైవసన్నిధిలో చోటు పొందినది సత్యమే. అల్లాహ్ తన దయతో నాకు తన సామీప్యమును కల్పించినప్పుడు అతనికి నేను కృతజ్ఞతలు తెలుపుట నా కర్తవ్యము కాదా?. ఎందుకనగా ఉపకారమునకు బదులు కృతజ్ఞతే ఉండును.

అల్లాహ్ తాలా అనుమతి లేనిదే వారు ఏ కార్యము చేసేవారు కాదు. వారి జీవిత సంఘటనలలో ప్రస్తావించినట్లు మక్కా వారు వారిని ఎంతో కఠినముగా హింసించినను అల్లాహ్ ద్వారా సువార్త వాణి అవతరించనిదే, సువార్త వాణి ద్వారా మక్కా నుండి ప్రస్థానము చేయు ఆదేశము రానిదే వారు మక్కాను విడిచిపోలేదు. మక్కా వారి దౌర్జన్యములు అధికమైనప్పుడు తమ అనుచరులకు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేయు అనుమతినిచ్చిరి. మీరు కూడ మా వెంట రమ్మని అనుచరులు కోరినప్పుడు నాకింత వరకు అల్లాహ్ అనుమతి లభించలేదని వారు తెల్పిరి. హింస, విపత్తు సమయంలో ప్రజలు తమ మిత్రులను, బంధువులను తమ చుట్టు చేర్చుకుంటారు. కాని వారు తన సమాజమును ఎబిసీనియా వైపు ప్రస్థానము చేయవలెనని ఆదేశించి తాను ఒక్కరే మక్కాలో ఒంటరిగా ఉండి పోయిరి. ఎందుకనగా వారి అల్లాహ్ వారికి ప్రస్థానము చేయుటకు ఆదేశమివ్వలేకుండెను.

అల్లాహ్ శాసనమును వారు వినుచుండగా, ప్రత్యేకముగా వారికి తమ విధుల గురించి సూచనలు ఇవ్వబడిన సూక్తుల సమయమున వారి కన్నుల నుండి సహజముగా కన్నీళ్ళు వచ్చేవి. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) వ్యాఖ్యానము ప్రకారము ఒక సందర్భమున పవిత్ర ఖుర్ఆన్ కొన్ని సూక్తులను పఠించి వినిపించమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఆదేశించిరి. సమాధానముగా నేనిట్లు తెల్పితిని. ఓ రసూలుల్లాహ్! ఖుర్ఆన్ మీపై అవతరించినది. నేను మీకేమి వినిపించగలను.? వారిట్లనిరి. ఇతరులు ఖుర్ఆన్‌ను చదువుచుండగా వినుటను నేను ఇష్టపడుతాను. అందుకని నేను అన్నిసా ఆధ్యాయమును చదివి వినిపించడం ప్రారంభించితిని. చదువుచూ నేను ఈ సూక్తి వరకు చేరుకుంటిని. **ఫకైఫ ఇజా జిఇనా మిన్ కుల్లి ఉమ్మతిన్ బి షహీదిన్ వ జి ఇనా బిక అలా హావులాహి షహీద** (అన్నిసా: 42) అనగా ప్రతి సమాజము నుండి మేము ఆ సమాజపు ప్రవక్తను సాక్షిగా తెచ్చి వారి గణణ చేయుదుము. అటులనే మేము నిన్ను నీ జాతి ముందు గణణ కొరకు సాక్షిగా చేసి నిలిపినప్పుటి స్థితి ఎలా ఉండునో?. ఈ సూక్తి వరకు చేరగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆగుము, ఆగుము అనిరి. నేను వవారి వైపు చూడగా వారి రెండు కన్నుల నుండి కన్నీటి ధార ప్రవహించుచుండెను.

ప్రార్థనల విషయములో వారు అమిత శ్రద్ధను కల్గి ఉండేవారు. తీవ్ర అనారోగ్యమునకు గురి అయినప్పుడు గృహములోనే లేదా పరుండి నమాజ్ చేసుకునే అనుమతిని అల్లాహ్ తాలా ఇచ్చినను వారు ఇతరుల సహాయముతో నమాజ్ సల్పుటకు మజ్జిద్‌కు వచ్చేవారు. ఒకరోజు వారు నమాజ్‌నకు రాలేకపోయినందున హజ్రత్ అబూబకర్ (రజి) ను నమాజ్ సల్పించవలెనని ఆదేశించిరి. కాని అంతలోనే ఆరోగ్యం కొంచం మేరుగు పడినట్లు కనిపించగానే ఇద్దరు వ్యక్తుల సహాయముతో మస్జిద్‌నకు బయలుదేరిరి. అతి బలహీనత వలన వారి రెండు పాదములు నేలపై ఈడ్చుకుంటూ పోయాయని హజ్రత్ ఆయిషా (రజి) తెలిపిరి.

ఆనందము కల్గినప్పుడు మరియు శ్రద్ధ కల్పించాలను కున్నప్పుడు ప్రపంచములో చప్పట్లు కొట్టెదరు. అరబ్బులలో కూడ ఈ ఆచారమే కొనసాగుచుండేది. కాని వారికి అల్లాహ్ ఆరాధన, అతని స్మరణ పట్ల అమితాసక్తి ఉన్నందున ఆనందముల సమయంలో, ఏకాగ్రత కల్పించుటకు కూడ దైవస్మరణ చేయడమే ఉత్తమమని బోధించిరి. ఈ విషయమును గూర్చి ఇలా ప్రస్తావన గలదు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక పనిలో నిమగ్నమై ఉండగా నమాజ్‌కు సమయమైనది. వారు (స) హజ్రత్ అబూబకర్ (రజి)ను నమాజ్ చేయించమని ఆదేశించిరి. ఇంతలోనే పని పూర్తి కాగా వెంటనే వారు మస్జిద్ వైపునకు బయలు దేరిరి. వారు (స) మస్జిద్‌నకు చేరుకున్న సమయంలో హజ్రత్ అబూబకర్ (రజి) నమాజ్ చదువించుచుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌నకు వచ్చారని గ్రహించిన అనుచరులు హజ్రత్ అబూబకర్ (రజి)ను తెలియపర్చుట కొరకు చప్పట్లు కొట్టుచుండిరి. ఒకవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌కు వచ్చినందుకు ఆనందమును వ్యక్తము

(11వ పేజీలో చదువుము. )

**124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz